



## నేడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు

మర్రిగూడ, జనవరి 02 ప్రభాతవార్త

గత కొంత కాలం కిందట మండల కేంద్రంలో నిర్మించిన సామాజిక వైద్యశాల ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. సదరు సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 03, జనవరి 2023 | 16 పేజీలు




# ఆలయాలకు.. పోటెత్తిన భక్తులు

- ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- తెల్లవారుజాము నుంచే భక్తుల పూజలు
- దేవున్ని దర్శించుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు







వివరాలు లోపలి పేజీల్లో...

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వేకుంఠ ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రముఖ దేవాలయాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారంలో భక్తులకు దైవ దర్శనం కల్పించారు. ఆయా ఆలయాల్లో మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తెరుచుకున్న వైకుంఠ ద్వారాలు భక్తులందరికీ కనువిందు చేశాయి. ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

## మన ఊరు మన బడి ప్రగతి పనులను వేగవంతం చేయాలి

**కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్**

**పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**



2లో...


పెన్‌పహాడ్, ప్రభాతవార్త:
మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన లింగాల, తంగెళ్లగూడెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ప్రగతి పనులను వేగవంతం పూర్తి చెయ్యాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. సోమవారం ఆయా గ్రామాల పాఠశాలలను

## యువకుడి దారుణ హత్య

**మిర్యాలగూడ క్రైం,జనవరి 2 ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకులు చెప్పకునే క్రమంలో ఇరువర్గాలు దూషణలకు దిగడంతో ఓ యువకుడిపై మరొకరు ఇనుపరాడ్‌తో దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన అదివారం రాత్రి మిర్యాలగూడ మండలం తడకమళ్లలో చోటు చేసుకుంది. స్థానికు లు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తడకమళ్ల గ్రామా నికి చెందిన జంగాల నర్సయ్య-నర్సమ్మ కుమారుడు సుధాకర్(28) మరో ఇద్దరితో కలిసి తడకమళ్ల బస్టాఫ్ సమీపంలో ఉన్నాడు. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన తక్కెళ్లపాడ్ గ్రామానికి చెంటిన చిటె కల సోమయ్య కుమారుడు మల్సూర్, సుధాకర్‌ను అడ్డగించి న్యూ ఇయ్యర్ వేడుకలు చెప్పుకుంటూ దూషించడంతో ఇదేమిటని సుధాకర్ ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ తీవ్రమైంది.

2లో...

**విషెష్ చెప్పే క్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ**



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

## జిల్లా అభివృద్ధికి పునరంకితమవ్వాలి

**గెట్ టు గెదర్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



భువనగిరి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :

ఏ పనిలోనైనా ప్రజల బాగస్వామ్యమే ముఖ్యమని, వారి ఆశయాల తోడ్పాటుకు మనమంతా పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులు, మీడియా ప్రతినిధులను కోరారు. సోమవారం కాలెక్టరేట్ సమావేశ మంధిరంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జరిగిన గెట్ టు గెదర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె అందరికీ నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సం చాలా వేగంగా వెళ్లినట్లుందని, గత సంవత్స రంలో నూతన కలెక్టరేట్ సముదాయం,



2లో...

# యువకుడి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో సుధాకర్ తలపై మల్హార్ మిషన్ భగీరథ నల్లాలకు ఏర్పాటు చేసిన ఇనుప రాడ్‌తో బలంగా మోదాడు. దీంతో తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. కాగా దాడి సమాచారం అందుకున్న సుధాకర్ తల్లి ఘటన స్థలంలో అతనిని లేపే ప్రయత్నం చేసింది. 108వాహనం రాగా మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. హత్య నేపథ్యంలో తడకమళ్ల, తక్కెళ్లపాడ్ గ్రామాల్లో ఎటువంటి ఘర్షణలు జరగకుండా రెండు గ్రామాల్లో పోలీసులు పహార ఏర్పాటు చేశారు. ఘటన స్థలాన్ని మిర్యాలగూడ డిఎస్‌పి వై.వెంకటేశ్వర్‌రావు, రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులుగౌడ్‌తో కలిసి పరిశీలించి వివరాలను సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

**మద్యం మత్తులో ఘర్షణ..? చివరికి హత్య..!**

మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో అదివారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగి హత్యకు దారితీసేందుకు..మద్యం మత్తే కారణమని స్థానికులు అరోపిస్తున్నారు. వీరంతా కలిసి తడకమళ్ల బస్టాఫ్ సమీపంలో ఓ బెల్ట్‌షాపులో మద్యం సేవించిన అనంతరం వివాదం మొదలైందని ప్రచారం సాగుతోంది. గ్రామంలో అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని, ఈ తరహా ఘటనలకు లిక్కర్ విక్రయాలే కారణమని స్థానికులు అరోపిస్తున్నారు.

# జన సందోహం నడుమ మంత్రి పువ్వాడ

**సాదర స్వాగతం పలికిన మహిళలు**

**విద్యుత్, త్రాగునీరు, పారిశుద్ధ్యం, గుంతల పూడిక, వృద్దుల పెన్షన్లు, డ్రైయిన్‌లు తదితర సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశం**

**2వ రోజు వాడ వాడకు పువ్వాడ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పువ్వాడ**



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 2, ప్రభాతవార్త :*

స్థానిక సమస్యలు తక్షణ పరిష్కారం అయ్యే విధంగా రూపొందించిన కార్యక్రమం వాడ వాడకు పువ్వాడ కార్యక్రమం 2వ రోజు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఖమ్మం నగరం 38వ డివిజన్ ఖిల్లాలో మంత్రి పువ్వాడ నేరుగా ఇంటింటికి వెళ్ళి ప్రజలకు నేరుగా కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్‌లో గల పూర్వబావి, రోడ్డుపై ఉన్న ట్రాన్స్‌పార్మర్‌లు, అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వలు, ఆసరా పెన్షన్‌లు, స్మశాన వాటిక తదితర అంశాలపై స్ధానిక ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా పనులను తక్షణమే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురబిని ఆదేశించారు. అర్హులైన ఉండి చిన్న చిన్న సమస్యలు, ఆసరా పెన్షన్ పొందలేని వారికి తగు సూచనలు చేసి వారికి పెన్షన్ వచ్చేలా చేయాలని మంత్రి ఆదేశించారు. డివిజన్ మధ్యలో ఉన్న పాతబవి దుర్గంధం వెదజల్లుతూ ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా ఉందని ప్రజల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కార దిశగా ప్రత్యామ్నాయ పనులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల ఆధునీకరణకు తన సీడీపీ నిధుల నుండి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల తరగతి భవనంకు రంగులు వేయించి వాల్ ప్రాజెక్టు కింద చిత్రాలను వేయించాలని అధికారులకు సూచించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ రూ. 20కోట్లు మంజూరు చేశారని ఆయా నిధుల నుండి డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలకు ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్ధాయిలో అందుతున్నాయా....? లేదా అని స్వయంగా పర్యవేక్షించే అవకాశం కలిగిందన్నారు. మంత్రి వెంట మున్సిపల్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, పోలీస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిశాయి

**- కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 2 - ప్రభాతవార్త:*

ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు దిగ్విజయంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఉత్సవాలు విజయవంతంపై సోమవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజా ప్రతినిధులను, పాత్రికేయులను, జిల్లా ప్రజలను, అధికారులను అనధికారులకు ఆయన అభినందించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఉత్సవాలు వీక్షించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలం విచ్చేశారని చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సిబ్బంది భాగస్వామ్యంతో భక్తులు ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు వ్యర్ధాలను తొలగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రం చేశారని, వారి సేవలను ఆయన కొనియాడారు.

# పర్ణశాలలో ఉత్తరద్వారం ద్వారా స్వామి వారి దర్శనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారు సోమవారం ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని పురస్కరించుకుని దేవాలయ తలుపులు రాత్రి 01.గంటలకు తెరిచారు. సుప్రభాతం, తిరువారాధన, పంచామృతాభిషేకం, మూలవరులకు నూతన పట్టువస్త్రాలంకరణ, ధనుర్మాసాన్ని పురస్కరించుకుని 18వ పాశురాన్ని స్వామి వారికి విన్నవించారు. విశేష ప్రసాద నివేదన కార్యక్రమాన్ని వేదపండితులు శాస్త్రయుక్తంగా నిర్వహించారు. ఉత్సవవరులకు తిరుమంజనం, పట్టువస్త్రాలంకరణ చేసి ఉత్తరద్వారంలో స్వామి వారిని గరుధ వాహనంపై కూర్చోబెట్టి తెల్లవారుజామున 5 గంటలకు భక్తులకు స్వామివారి దర్శనం కోసం ఉత్తరద్వారాన్ని తెరిచారు. ఉత్తరం ద్వారా దర్శనమిస్తున్న స్వామి వారిని పలువురు మండల అధికారులు, దేవాలయ అధికారులు, రెవెన్యూ అధికారులు, భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆనందపరవంతో స్వామివారి ఉత్తరద్వార దర్శనభాగ్యం కలిగిందని జై శ్రీరాం జైజై శ్రీరాం అనే నినాదాలతో భక్తులు పరవశించి పోయారు. ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు స్వామి వారు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించి ప్రధాన ద్వారం గుండా ఆలయంలోనికి తోడ్కొని వెళ్ళారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్, ఎంపీడీవో చంద్రమౌళి, సీ.ఐ దోమల రమేష్, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి దంపతులు, ఆలయ ఏఈవో భవాని రామకృష్ణ, సూపరింటెండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ చంటి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**-పర్ణశాలలో నమ్మాళ్‌వారి పరమపదోత్సవాలు**

పర్ణశాల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో సోమవారం నుండి 6 రోజుల పాటు నమ్మాళ్‌వారి పరమపదోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి సన్నిధానంలో ఆళ్ళు వారి యొక్క పాసర విన్నపం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఆరు రోజుల పాటు స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం, రాత్రి ఏడుగంటల నుండి నిర్వహిస్తున్నట్లు, అనంతరం స్వామి వారి విశేష ప్రసాద నివేదన, తీర్ధప్రసాదాల వినియోగం భక్తులకు అందజేయడం జరుగుతుందని ఆలయ అధికారులు భక్తులకు తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి పునరంకితమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి..)

యాదాద్రి శ్రీలక్ష్మినర్సింహస్వామి వారి దేవాలయ పునరుర్ఘాటన వంటి కీలక కార్యక్రమాలు జరిగాయని, మీడియా తోడ్పాటుతో జిల్లా యాంత్రాంగం ఒక టీముగా ఏర్పడి ఇన్వాల్వ్ అడ్మినిస్ట్రేషన్‌గా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో మండల స్పెషల్ ఆఫీసర్స్ కృషి అమోఘమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలు, పాఠశాలలను క్షేత్రస్థాయిలో తనిఖీలు, పరిశీలన చేసి లోపాలను సరిచేసుకొని ముందుకు వెళ్లడం జరుగుతున్నదని, అధికారులు ఒక ఆర్మీలాగా పనిచేస్తున్నారని, వారికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. నాకు తోడుగా వున్న వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ధరణిలో పెండెన్సీ లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, రెవెన్యూ యంత్రాంగం నిర్విరామంగా చక్కగా పనిచేస్తున్నదని అన్నారు. జిల్లాలో వినూత్నంగా స్నేహిత కార్యక్రమం రూపొందించామని, జిల్లాలో మహిళల్లో రక్తహీనత 70 శాతం నుండి 50 శాతం వరకు తగ్గించగలిగామని అన్నారు. జిల్లాలో నర్విహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ పట్ల కేంద్రబృందం అభినందనలు తెలిపిందని, విటమిన్, కిచెన్ గార్డెన్‌ల ఏర్పాటుతో మధ్యాహ్న భోజనంలో అదనంగా కూరలు చేరడం పట్ల ఉపాద్యాయుల కృషి ఎంతో వుందని అన్నారు. ప్రనజలు అందించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, సత్వర పరిష్కారం వలన వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో, వాటిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో మీడి పాత్ర ఎంతో వుందని, విద్య, వైద్యం, వంటి విషయాలలో పేదలకు, బడుగు వర్గాలకు లబ్ధిచేకూర్చే అంశాలలో మీడియా కీలకపాత్ర పోశిస్తున్నదని తెలిపారు. ఎప్పటికప్పుడు సూచనల రూపంలో జిల్లా యంత్రాంగానికి తోడుగా వుంటున్నదని, మీడియా బాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధిలో మనమంతా పునరంకితమై గణనీయ ప్రగతిని సాధిద్దామని అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి మాట్లాడుతూ అనేక రంగాలలో మన జిల్లా ముందంజలో ఉందని, గత సంవత్సరం పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల అమలులో విశేష ప్రగతి సాధించామని, అదే స్పూర్తితో ఈ సంవత్సరం కృషి చేద్దామని అన్నారు. 2023 సంవత్సరం ఇంటర్నేషనల్ మిల్లెట్స్ ఇయర్‌గా ఎంపికైనందున ఆరోగ్య, నూ ్యట్రీషన్ రంగాలలో మరింత చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని అన్నారు. సమీకృత మార్కెట్ల ఏర్పాటు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో కీలకమైన నాలుగవ పిల్లర్ అయిన మీడియా తోడ్పాటుతో జిల్లా యంత్రాంతం ప్రతీ ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందేలా కృషి చేస్తుందని, జిల్లా యంత్రాంగానికి మీడియా ఒక వారధి అని, అందరి బాగస్వామ్యంతో జిల్లాను ముందంజలో నిలపడానికి అందరం కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో చైటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ఏ.ఉపెందర్‌రెడ్డి, జిల్లా గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి ఉపెందర్‌రెడ్డి, జిల్లా నాన్ గజిటెడ్ సంఘ అధ్యక్షులు జగన్, జిల్లా రెవెన్యు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగేశ్వరాచారి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మిడియా ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తొలుత ఉద్యోగ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు బొకేలు, స్వీట్స్ బదులుగా విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్, సింగిల్ బెడ్షీట్స్, టవల్స్, స్టెషనరీ వస్తువులను జిల్లా కలెక్టర్‌కు బహుకరించారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి..)

హెల్త్ సెంటర్)ను నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, డిసిహెచ్‌ఎం డాక్టర్ మాతృ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంతో చింతపల్లి, మాల్, నాంపల్లి, గుర్రంపోడు, చండూరు మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

# మన ఊరు మన బడి ప్రగతి పనులను వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఆకస్మికంగా సందర్శించి పనుల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులు సర్పంచ్లు, ఎస్ఎంసీ చైర్మన్లని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విధ్యాదికారి కె. అశోక్, మండల విధ్యాదికారి ఎన్. రవి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏఈ గోపి, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఎచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న సిఎం కెసిఆర్

### ...పున్న కైలాస్‌నేత

### .... సిఎం కెసిఆర్ ఫ్లెక్సీదగ్ధం

**తిప్పర్తి,2డిసెంబర్ ప్రభాతవార్త:**

సిఎం కెసిఆర్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్‌నేత విమర్శించారు. హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు దగ్గర ధర్నా నేపథ్యంలో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఆ పాఈర్ట బిసి, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ ఫ్లెక్సీని దగ్ధం చేశారు.సిఎం కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పున్న కైలాస్‌నేత మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయితీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు ప్రతినెల ఇచ్చిన నిధులను దొంగచాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని ఆరోపించారు. గ్రామ పంచాయితిలకు మౌలిక సదుపాయాల కల్పనకు, జీత బత్యాలకు అత్యవసరాకు విడుదల చేయాల్సిన 250కోట్ల రూపాయలను 7నెలలుగా నిలివేయడంతో గ్రామ పంయిచాయితిల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామాలలో సర్పంచులు,ఎంపిటిసిలు అప్పులు తీసుకుని రైతు వేదికలు, స్మశాన వాటికలు నిర్మించడంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. గ్రామ పంచాయితీల హక్కుల సాధనకు టిపిసిసి రాజీవ్ గాంధీ పంచాయితీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్కువద్ద భారీ ధర్నా , నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించగా రేవంత్‌రెడ్డితో పాటు పార్టీ శ్రేణులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో సిఎం కెసిఆర్ ప్రభుత్వం తప్పతని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకలు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతమ్, జంజరాల గిరి, నాంపలినలనరసింహ, రాజు ,సైదులు,షరీఫ్,జహంగీర్, జోగు వెంకటేశద్వర్లు,అజయ్,రమేష్, మహేందర్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైకుంఠ ఏకాదశి మహోత్సవం

**చండూరు/గట్టుప్పల్,2డిసెంబర్ ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో గల మార్కండేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం, సీతారామచంద్ర స్వామి ఆలయాలలో సోమవారం వైకుంఠ ఏకాదశి సర్వదినాన్ని పురస్కరించుకుని అత్యంత వైభవంగా ఉత్తర ద్వార దర్శనాన్ని నిర్వహించారు. ఆలయ పూజారులు వేకువ జాముననే స్వామివారి ఉత్తర ద్వార దర్వనం, పూజా కార్యకమ్రాలకు సంబందించిన ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనంకోసం భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కోమటివీరేశం, ఉబయ దేవాలయా కమిటీల చైర్మన్ రావిరాల నగేష్, పులిపాటి ప్రసన్న, రాపోలు నారాయణ, గుంటి వెంకటేశం, జూలూరి ఆంజనేయులు, జూలూరి శ్రీనివాసులు, గుర్రం భిక్షమయ్య, గంజి నరసింహ, చిలుకూరి శ్రీనివాస్, ఏలే నరంద్ర, కల్మికొండ మహేష్, గంజి నరసింహ, తిరందాసు ఆంజనేయులు, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో కాంగ్రెస్ నేతల అరెస్టు

### ... ముఖ్యమంత్రిది నిరంకుశపాలన

### .....తండు సైదులు గౌడ్

**తిప్పర్తి,2డిసెంబర్ ప్రభాతవార్త:**




సర్పంచులకు మద్దతుగా పంచాయితీ నిధులు అంశంపై ఇందిరా పార్కువద్ద ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తండు సైదులుగౌడ్‌ను, మండలంలోని ముఖ్య నాయకులను తిప్పర్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ నిధులు రాకుండా గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని, ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ పాలన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వడంతో శరవేగంగా అభివృద్ధి జరిగిందని ,అప్పుడు ప్రశ్నిస్తే అరెస్టులు ,గృహనిఆర్భంధాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామ పంచాయితీలకు నిధులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో,రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వంమే అని ధీమా వ్యకతనం చేశారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సమస్యలపై ముందుండి పోరాడుతామని, ప్రభుత్వం మొండి వైఖరిని ప్రజలలో వినిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం ప్రశాంత్, బద్దం సైదులు, సోమరాజు,గుమ్మడివెల్లి యాదగిరి, వంగూరి గిరి, గెండెబోయిన సైదులు, ఎద్దు రాజు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుక

**తిప్పర్తి,2డిసెంబర్ ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్‌పి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కేక్ కట్‌చేసి కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ పంచాయితిరాజ్ మినీస్టీరియల్ ఉద్యోగులు సంఘం 2023 క్యాలెండర్‌ను చైర్మన్ నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డిప్యూటి సిఈవో జి.కాంతమ్మ తెలంగాణ పంచాయితిరాజ్ మినీస్టీరియల్ ఉద్యోగులు సంఘం రాష్ట్రఅధ్యక్షులు ఏపాల సత్యనారాయణరెడ్డి,జిల్లా అధ్యక్షులు రాంబాబు.కార్యదర్శి నరేందర్‌రెడ్డి, కార్యాలయ ఉద్యోగులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

**తిప్పర్తి,2డిసెంబర్ ప్రభాతవార్త:**



పిఆర్‌టియు తిప్పర్తి మండల శాఖ ఆధ్వర్యంలో 2023క్యాలెండర్‌ను మండల వనరలు కేంద్రంలో మండల విద్యాధికారి కత్తు అరుంధతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు నామిని మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దండెంపల్లి లక్ష్మినారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిట్టిప్రోలు సదానందం, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్నాటి సైదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చక్రు, శంకర్, శ్రీనివాస్,దామోదర్ రెడ్డి, కల్పన, పద్మ, జోత్స్నకుమారి, సుచరిత,కొండయ్య, బృహిని, పుష్పతలత, ప్రణీత పాల్గొన్నారు.

# మాల మహానాడును మరింత బలోపేతం చేయాలి

**కోదాడ టౌన్, జనవరి 02 ప్రభాతవార్త**



మాల మహానాడు పట్టణ అధ్యక్షుడిగా పిడతల శంకర్‌రావును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పిడతల శ్రీను నూతన అధ్యక్షుడికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసుకుని మాల మహానాడును మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చిమళ్ల రామ్మోహన్‌రావు, అంబేద్కర్ మాలమిత్ర అసోసియేషన్ అధ్యక్షులు, మున్సిపల్ డీఈ లచ్చిమల్ల పిచ్చయ్య, మారె ్కట్ కమిటీ డైరెక్టర్ వాస్తురేఖ నాగేశ్వరరావు, పిడతల హనుమంతరావు, పాలడుగు నాగరాజు, అంబేద్కర్ యూత్ సభ్యులు లచ్చిమల్ల అంజి, కామళ్ల ప్రవీణ్, పాలడుగు ఉపేందర్, వంశీ, లచ్చిమళ్ల శివ, చెవుల జాన్, గంటెల పుల్లయ్య, నాగార్జున, వంశీ, కిరణ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 10 వేలు ఆర్థిక సహాయం

**నడిగూడెం, జనవరి 02 ప్రభాతవార్త**



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేళ్ల లింగయ్య యాదవ్ భార్య అనారోగ్యానికి గురి కాగా సోమవారం కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఆరోగ్యం కుదుట పడేందుకు చికిత్సలో భాగంగా ఆర్థిక సహాయాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కరక్కాయలగూడెం సర్పంచ్ నూకల యుగంధర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు దున్నా ప్రవీణ్‌కుమార్, మహ్మద్ రఫీ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్లు ఆవిష్కరణ

**నడిగూడెం, జనవరి 02 ప్రభాతవార్త**

ఈ నెల 4న సూర్యాపేట పట్టణానికి ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికుల సంఘర్ ్ష యాత్ర వస్తున్న నేపథ్యంలో జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానికంగా పోస్టర్లను ఆవిష్కరించారు. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్టు రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. యా త్రకు స్వాగతం పలికి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాము, శ్రీను, ఉపేందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# గులాబి జెండాయే అందరికీ అండ

*మునగాల, జనవరి 02 ప్రభాతవార్త*

గులాబి జెండాయే అందరికీ అండ అని, ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వమే మనందరికీ శ్రీరామరక్ష అని ప్రజలంతా నమ్ముతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గణపవరంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా గ్రామానికి చెందిన 30 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా గత ఎనిమి దేళ్లుగా సాగుతున్న అభివృద్ధికి ఇతర పార్టీల నుండి ఆగకుండా వలసలు కొనసాగుతు



న్నాయన్నారు. సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధికి కార్యక్రమాలను చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కొత్త, పాత తేడా లేకుండా అందరినీ సమానంగా చూసే పార్టీ టిఆర్ఎస్ ఒక్కటే అన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ నాయకత్వంలో అందరూ పనిచేయాలన్నారు. అదే విధంగా దాతల సహకారంతో నిర్మించిన ఆసరా ఫించన్ భవన్, పల్లె దవాఖానా భవ నాలను ఆయన ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ నర్సింహరావు, సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కందిబండ సత్య నారాయణ, లింగారెడ్డి, ఎలుకా వెంకట్‌రెడ్డి, గౌని శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణరెడ్డి, ముత్తయ్య, జితేందర్, ప్రసాద్‌రెడ్డి, గన్నా నరసింహరావు, వీరబాబు, బత్తుల శ్రీనివాస్, పొనుగోటి రంగా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*మునగాల, జనవరి 02 ప్రభాతవార్త*

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు సోమవారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుండే భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారం నుండి దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు బాగుండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీర్వాదం, అనుగ్రహం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఉందని, ఆ అనుగ్రహంతో మరెన్నో ప్రజోపయోగ పనులు చేస్తారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రతి ఏటా బరాఖత్‌గూడెం వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాలు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొప్పుల వీరమ్మ, దేవాలయ కమిటీ చైర్మన్ బొంతు మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్. సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, లింగారెడ్డి, ఎలకా నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గన్నా నర్సింహరావు, బత్తుల శ్రీనివాస్, పొనుగోటి రంగా, నాగిరెడ్డి, మొలుగూరి నాగరాజు, వీరు, సైదా, కోటేష్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*నడిగూడెం, జనవరి 02 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్నారు. వేకువజామున తలంటుస్నానాలను ఆచరించి భక్తులు ఆలయాలకు వెళ్లారు. ఉత్తర ద్వార దర్శనం వద్ద బారులు తీరారు. స్థానిక శ్రీ కోదండరామస్వామి, రత్నవరం, సిరిపురం, వేణుగోపాలపురం తదితర గ్రామాల్లోని కోదండరామస్వామి ఆలయాల్లో ముకో ్కటి ఏకాదశి వేడుకలు భక్తిశ్రద్దలతో చేపట్టారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మ, చక్రధరాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి ప్రాముఖ్యతను తెలియజేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ప్రకతి వ్యవసాయ ప్రాజెక్టు నిర్వహించాలి

*నడిగూడెం, జనవరి 02 ప్రభాతవార్త*



ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు నిర్వహించాలని సోమవారం నడిగూడెంకు చెందిన ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త మొలుగూరి గోపయ్య కలెక్టర్ పాటిల్ కేశవ్ హేమంత్, జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో పలుచోట్ల రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. పెట్టుబడులు తగ్గించుకుని సహజసిద్ద పద్దతులు పాటిస్తూ ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక ప్రాజెక్టు ప్రవేశపెట్టి ప్రకృతి వ్యవ సాయానికి ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. కొంత బడ్జెట్‌ను కేటాయించి ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందని గోపయ్య సదరు వినతిపత్రంలో పేర్కొన్నారు.

# విఓఎపై చర్యలు తీసుకోవాలి

*అనంతగిరి, జనవరి 02 ప్రభాతవార్త*

మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వాయిలసింగవరం సంఘ బంధం - 1 వివోఏగా పనిచేస్తున్న కొల్లు సుబ్బారావు అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలు చిత్రీకరించాడని వాయిల సింగారం గ్రామానికి చెందిన చాచానెహ్రూ, హనుమ మహిళా సంఘాలకు చెందిన మహిళలు ఎపిఎం లక్ష్మికి ఫిర్యాధు చేశారు. తమకు బ్యాంకు లోన్లు ఇప్పిస్తానని ఫోటోలు చిత్రీకరించి బ్యాంకు లోన్లు కూడా ఇప్పించలేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. స్త్రీల ఆత్మగౌరవాన్ని అభాసుపాలు చేస్తున్న వివోఏపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గూడపూరి లింగమ్మ, భారతమ్మ, మేళ్లచెరువు లక్ష్మీకాంతం, కలకొండ శైలజ, బొజ్జా వెంకటమ్మ, మేళ్లచెరువు సింధూర, బొడ్డుపల్లి మరియమ్మ, గూడపూరి ఉమ ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టులు

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం సర్పంచు వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ అభివృద్ధికి సహరించడం లేదని, టిపిపిసి ఇచ్చిన పిలుపే మేరకు ఇందిరా పార్కు ధరా ్నకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను సోమావరం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పలువురు నాయకులను హౌజ్ అరెస్టులు చేశారు. అరెస్టులు అయిన వారిలో మందుగుల బాలక్రిష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, మైలారం రాములు, బైకని నరేందర్, మినుగు గోపాల్, జక్కల శ్రీశైలం, చెక్క కిరణ్, రాసమల్ల నరేష్ తదితరులున్నారు.

# ఎంపీ నిధులతో డ్రైనేజి నిర్మాణ పనులకు శంఖుస్థాపన

*కోదాడ టౌన్, జనవరి 02 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని గోపిరెడ్డినగర్ ఆర్చి బజారులో నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో తారతమ్యాలు లేకుండా అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. ఎంపీ నిధుల ద్వారా పట్టణంలో అభివృద్ధి పనులు జరగడం పట్ల ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, చల్లా శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహానందరెడ్డి, పవన్, సలీం, నవీన్, సీతారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన కిట్స్ విద్యార్థినిలు

*కోదాడ రూరల్, జనవరి 02 ప్రభాతవార్త*



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శి ంచినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఈసీఈ, సిఎస్ఈ, సివిల్ విభాగాల విద్యార్థినిలు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రా మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, కోక్ ఒవిన్, కోల్ కెమికల్ ప్లాంట్, సెంటర్ ప్లాంట్, ఉక్కు తయారీకి ఉపయోగపడే వివిధ విభాగాలను సందర్శించారు. ఉకు ్క కర్మాగారంలోని యూనిట్ ఇంచార్జి నాగేశ్వరరావు విద్యార్థులకు వివిధ విభాగాల పనితీరును ప్రత్యక్షంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతతి జనార్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ. 65 వేలు విలువ చేసే గరుడ వాహనం బహుకరణ

*నడిగూడెం, జనవరి 02 ప్రభాతవార్త*



మండలంలోని రత్నవరం గ్రామ శ్రీ కోదండరామస్వామి ఆలయానికి మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన గడ్డమీది మల్లయ్య మనవరాలు గుండ్ల ఫల్గుణి, చరణ్ దంపతులు సోమవారం రూ. 65 వేలు విలువ చేసే గరుడ వాహనాన్ని బహుకరించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం వాస్తవ్యులైన వారు ఆలయ కమిటీ సభ్యులకు గరుడ వాహనాన్ని అందజేశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు దాతలను అభినందించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి




**తిరుమలగిరి సాగర్, , ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు చిలకమర్రి మురళీధరచార్యులు అధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తి శ్రద్ధలతో వైకుంఠ ఉత్తర ద్వారం భగవత్ దర్శనార్ధం విష్ణు పురాణం పాటించారు. అలయ అర్చకులు మాట్లాడుతూ ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయని, సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే వైకుంఠ ఏకాదశి లేదా ముక్కోటి ఏకాదశి అంటారని పేర్కొన్నారు. వైకుంఠ వాకిళ్లు తెరుచుకొని ఉంటాయని వైష్ణవాలయాలలో గల ఉత్తర ద్వారం దగ్గర భక్తులు తెల్లవారుజాము నుంచే భగవద్దర్శనార్ధం వేచి ఉంటారన్నారు. మహా విష్ణువు గరువ వాహనారూఢుడై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి దిగివచ్చి భక్తులకు దర్శనమిస్తారనే విశ్వాసం కనుక దీనికి ముక్కోటి ఏకాదశి అనే పేరు వచ్చిందన్నారు. కార్యక్రమంలో చావ్వ బ్రహ్మానందరెడ్డి, శాగం పద్మావతి, ప్రమీల, కర్ణ శ్వేతా, గాలి మంగమ్మ, గుంటోజ్ బ్రహ్మాచారి, వల్లపు ఎల్లయ్య, కళావతి, వెన్న పూసల పుష్ప తదితరులు ఉన్నారు.

## వనితా క్లబ్ అధ్యక్షురాలిగా శ్రీలత

**నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త**





నేరేడుచర్ల వాసవీక్లబ్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రీజనల్ చైర్మన్ రాయపూడి భవాని సమక్షంలో నిర్వహించిన ఎన్నికలలో నూతన అధ్యక్షురాలిగా వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా పొలిశెట్టి సంధ్య, కోశాధికారిగా ఈగా భాగ ్యలక్ష్మిలు ఎన్నికయ్యారు. త ్వరలో పూర్తిస్థా యి కార్యవర్గాన్ని ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రీజనల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, కోశాధికారి గజ్జెల కోటేశ్వరరావు, కందిబండ వాసంతి, కందిబండ శ్రీనివా సరావు, ఊట్కూరి నటరాజ్, వనితాక్లబ్ మాజీ అధ్యక్షురాలు కందిబండ నర్మద, కోశాధికారి గరిణె జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల వాసవి క్లబ్‌కు ఉత్తమ అవార్డు



అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్,ప్ర ధాన కార్యదర్శి గజ్జెల కోటేశ్వరరావు, కోశాధికారి పొలిశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త**
ఉత్తమ సేవలందించినందుకు నేరేడుచర్ల వాసవిక్లబ్ ఉత్తమ క్లబ్‌గా ఎంపిక కాగా సోమవారం మిరా ్యలగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, మాజీ గవర్నర్ కోటగిరి రామకృష్ణల చేతుల మీ దుగా అవార్డు అందుకున్నారు. 2022 సంవత్సరంలో నేరేడుచర్ల వాసవిక్లబ్ విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిం చినందున ఈ అవార్డుకు ఎంపికైంది. అవార్డును అందుకున్న వారిలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ట్ కా ్యబినెట్ కోశాధికారి రాచ కొండ విజయలక్ష్మి, 2022వ సంవత్సరం వాసవిక్లబ్ అధ ్యక్షుడు మురారిశెట్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, కోశాధికారి ఉప్పల పుల్లయ్య, వనితాక్లబ్ కార ్యదర్శి గరిణె జ్యోతి, నూతన

## రవాణరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త**
ప్రభుత ్వం రవాణ రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏరా ్పటు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూ ర్తి కోరారు. సోమవారం నేరేడుచర్లలో జాన్‌పహాడ్ రోడ్ ఆటోయూనియన్ సభ్యులతో రవాణ కార్మికుల సంఘర్షణ యాత్ర రాష్ట్ర జీపు జాతా కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 12లక్షల మందికి పైగా పని చేస్తున్న రవాణరంగ కారి ్మకులకు సంక్షేమ బోర్డు లేకపోవడంతో ప్రమాదాలు జరిగినా, అంగవైకల్యం పొందినా, అనారోగ్యంపాలైనా ఎలాంటి సహాయం అందడంలేదన్నారు. సంక్షేమ బోర్డు ఏరా ్పటు చేసి ప్రతి కార్మికునికి పని చేస్తున్న చోటే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. కేరళ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమా ండ్ చేశారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కె.సైదా, మట్టయ ్య, నాగరాజు, బద్రి,నవీన్‌రెడ్డి, అంజి, బాలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి



**నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త**
ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి పిలుపునిచా ్చరు. ఆయన సోమవారం నేరేడుచర్లలో బిజెపి మండల అధ ్యక్షుడు పార్ధనబోయిన విజయ్‌కుమార్ అధ ్యక్షతన నిర్వహించిన మండల, పట్టణ పోలింగ్ బూత్‌ల అధ్యక్షుల సమావేశంలో మాట్లాడుతూ బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈనెల 7వతేదీన హుజూర్‌నగర్‌లో జరిగే జాతీయ అధ్యక్షులు జెసి.నడ్డా వరు ్చవల్ సమావేశంలో కార్యకర్తలందరు పాల్గొనాల ని కోరారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి ఇంఛార్జ్ వంగవీటి శ్రీనివాసరావు, జిల్లా ఓబిసి మోరా ్చ అధ్యక్షులు అంబళ్ల నరేష్, పట్టణ, మండల ఉపాధ్యక్షులు ఉరిమళ్ల రామూ ్మర్తి, అంబటి లెనిన్, ప్రధాన కార్యదర్శులు కొణతంనాగిరెడ్డి, పల్లి శ్రీనివాస్, నాయకులు రాజేష్‌రెడ్డి, చింతలచెర్వు సతీష్, తాళ్ల నరేందర్‌రెడ్డి,పర్సనబోయిన సత ్యం, మెట్టు మధుసూదన్‌రెడ్డి, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, తాళ్ల పరమేష్‌రెడ్డి, బైరెడ్డి బక్కిరెడ్డి, జొన్నలగడ్డ శ్రీను, పంగ వెంకన ్న, కడెం సతీష్, మల్గిరెడ్డి వెంకటరెడ్డి, పత్తేపురం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ఆక్రమణల తొలగింపు



**నేరేడుచర్లటౌన్ జనవరి 2 ప్రభాతవార్త**
నేరేడుచర్లలో మిరా ్యలగూడ- కోదాడ జాతీయ రహదారిపై ఆక్రమణలను సోమవారం మున్సిపల్ కమీషనర్ నీలిగొ ండ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ నవీన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో తొలగించారు. జాతీయ రహదారికి ఇరువైపులా 50అడుగు ల మేరకు నిర్మాణాలు తొలగించారు. రహదారి నిర్మాణంలో భాగంగా రెండు వైపులా నూతనంగా డ్రైనేజీలను నిర్మించారు. ఈ డ్రైనేజీలపై చిరు వ్యాపారులు, దుకాణాదారులు ఆక్రమించుకొని వా ్యపారం కొనసాగిస్తుండటంతో ట్రాఫి క్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో మున ్సపల్ సిబ ్బంది, పోలీస్ సిబ్బంది ఈ ఆక్రమణలను తొల గించి చర్యలు చేపట్టారు. రహదారిని, డ్రైనేజీలను ఆక్రమించుకొని వ్యాపారాలు చేసుకోవద్దని ఏర్పాటు చేసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అందరివాడుగా గుర్తింపు పొందిన నాయకుడు చంద్రశేఖర్ యాదవ్



**దామరచర్ల జనవరి 2 ప్రభాతవార్త**
క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా అందరి ఆదరాభిమానాన్ని చూరగొన్న నాయకుడు చంద్రశేఖర్ యాదవ్‌అని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌లు కొనియాడారు. సోమవారం మండలంలోని తెట్టెకుంట గ్రామంలో కమ్యూనిస్ట్ నాయకుడు దొంకదోకుల చంద్రశేఖర్ యాదవ్ విగ్రహావిష ్కరణ చేశారు. కమ్యూనిస్ట్ పార్టీలోచిరకాలం పని చేసినచం ద్రశేఖర్ చివరి దశలో కాంగ్రెస్ పార్టీలోచేరి అనారోగ్యంతో మృతు ్యవాతపడటం విచారకరమన్నారు. పార్టీలను ముందుకు నడిపించడంలో నిబద్ధతతో పని చేశాడని అన్నారు. ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, రవినాయక్, మాళోతు వినోద్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల శ్రీనివాస్, నాగునాయక్, టిఆర్ఎస్ నాయకులు బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కుందూరు రఘువీర్ జన్మదిన వేడుకలు

**దామరచర్ల జనవరి 2 ప్రభాతవార్త**
, సీనియర్ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం దామరచర్లలో ఘనంగా కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. కాంగ్రెస్ రెండువ ర్గాలుగా విడిపోయి వేరువేరుగా

## వైభవంగా శివ కేశవుల రథోత్సవం



**మేళ్ళచెరువు జనవరి 2 ప్రభాతవార్త**
స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్స వంలో శ్రీమహాలక్ష్మిదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి రథోత్స వం, గ్రామోత్స వం, శివపార్వతుల రథోత్స వం, గ్రామోత్స వం లు మేళతాళములతో, భజన కోలాటములతో రెండు రథముల ఊరేగింపు అత్యంత వైభవంగా జరి గాయి. ఈ కార్యక్రమాలలో శంకరరెడ్డి సరస్వతి, సిద్దం వెంకట రత్నం లక్ష్మీదేవి, గుజ్జుల కొండారెడ్డి, నరగిరినాధుని నర్సింహాచార్యులు లక్ష్మి, నల్లూరి తరుణాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు పద్మ,కొ ండపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నర్సి ంహారెడ్డి, భారీసంఖ్యలో భక్తులుపాలొన్నారు.

## బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి



*మోతె, జనవరి 02, (ప్రభాతవార్త):*
ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని సిరికొండ జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో టీఎస్‌యుటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు చాలా కాలంగా లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు నిరుత్సాహానికి గురవుతున్నారని, కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రమోషన్లు, బదిలీలు జరపాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు ఉద్యమిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా మండలాలలో జరిగే టీఎల్‌ఎం మేలాలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివోటిటీ కన్వీనర్ డి. లాలు, మండల ప్రధాన కార్యదర్శి దామల్ల నరేందర్, సాయి, శ్యామ్, చిత్తరంజన్, డి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు



*ఆలేరుటౌన్, జనవరి 02, (ప్రభాతవార్త):*
పట్టణ కేంద్రం రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం రోజున ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మల్లెల శ్రీకాంత్, వల్లపు ఉప్పలయ్య, దాడిగే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వవిప్‌కు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ దంపతులు



*ఆలేరుటౌన్, జనవరి 02, (ప్రభాతవార్త):*
ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య నర్సమ్మ దంపతులు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని కలిసి పూలబొకేతో సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, చిమ్మి శివమల్లు, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, మన్నె సంతోష్, బింగి గణేష్, దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో

*నకిరేకల్,2డిసెంబర్ (ప్రభాతవార్త):*



2023నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ,వలువురు ప్రముఖులు సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపినవారిలో అధికారులు ఎమ్మార్వో ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంఈవో నాగయ్య, ఎంపిడివోలు , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## జాజిరెడ్డిగూడెం దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

*అర్వపల్లి, జనవరి 02, (ప్రభాతవార్త):*



జాజిరెడ్డిగూడెం శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సోమవారం వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మంగళ హారతులు, పూలు, పండ్లు ,కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆనంద్ దీక్షితులు, గ్రామస్తులు దాసరి సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, గుడిపల్లి సోమిరెడ్డి, కూర జహంగీర్, హరి, కోటమట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోధనాభ్యాసన సామగ్రి ప్రదర్శన

*మోతె, జనవరి 02, (ప్రభాతవార్త):*
తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నేడు మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి కె. గోపాల్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టిఎల్ఎం మేళలో ప్రతి పాఠశాల నుండి తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం సంబంధించిన ఉపాధ్యాయులు టీఎల్‌ఎం తయారు చేసి ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

## పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి



*అర్వపల్లి, జనవరి 02, (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్రంలో గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు, ఐదు సంవత్సరాలుగా బదిలీలు లేవని వెంటనే రాష్ట్రంలో పదోన్నతులు బదిలీలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కే సయ్యద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో టీఎస్‌యూటిఎఫ్ డైరీలు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి. బాలాజీ, మండల ఉపాధ్యక్షులు కె. శ్రీనయ్య, ఎస్ విజిత, మండల నాయకులు వర్దెల్లి కృష్ణ, ఎన్. వెంకన్న, కె. నర్సయ్య, డి. చాంప్లి, బింగి శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్యే చిరుమర్తి



*నకిరేకల్,2డిసెంబర్,(ప్రభాతవార్త):*
నకిరేకల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారికి అభిషేకం, అష్టోత్ర నామావళి తోమాల సేవ,విష్ణుసహస్ర పారాయణం ఆలయ పూజారి కారంపూడి లక్ష్మణాచార్యులు ఆలయ చైర్మన్ బోనగిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యం నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం అళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టువారు నియమించిన ప్రవచకులు శ్రీమాన్ కైరంకొండ వెంకటేశ్వర్లుచే తిరుప్పావై పారాయణం ,ప్రవచనం ప్రతినిత్యం నిర్వహి స్తున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోజుఎంతో పవిత్రమైన రోజని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు ఉత్తర ద్వారం ద్వారా బగవంతుడిని దర్శించుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్టు తెలిపారు.

## శ్రీవెంకటేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం
### - మై హోం ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు

*మేళ్ళచెరువు జనవరి 2 (ప్రభాతవార్త)*



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ముక్కోటి ఏకాదశి ఉత్సవ అభిషేక కార్యక్రమాలలో మై హోం ఇ ండస్ట్రీయస్ పరిశ్రమ ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావు దంపతులు పాల్గొనా న్నరు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామివారి ఆలయ మునకు కలర్స్ వేయిస్తామని, మార్బుల్ స్టోన్స్ వేయిస్తామని, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్ని విధాలుగా గొప్పగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ మర్యాదలతోశ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార క్రమాలలో సిద్ధం వెంకటరత్నం లక్ష్మిదేవి, నరగిరినాదుని నర్సింహాచార్యులు లక్ష్మి, తరుణాచార్యులు, ఆలయ కమిటిల, ఉత్సవ కమిటిల సభ్యులు పాల్గొనా న్నరు.

## ఆలేరు ప్రెస్‌క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా పాషా



*ఆలేరుటౌన్, జనవరి 02, (ప్రభాతవార్త):*
ఆలేరు ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా ఎండి కుర్షిద్ పాషాను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం ఈ సమావేశంలో ఆలేరు ప్రెస్‌క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హనుమకొండ ఉపేంద్ర చారిని, అధ్యక్షులుగా తోట మల్లయ్య, తిరునగరి శ్రీనివాస్, ఎర్ర జాన్సన్, జూకంటి అనిల్‌ను ఎన్నుకోగా, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులుగా దాసి శంకర్, పి.మాదవరెడ్డి, దూడల సాగర్, కుళ్ల సిద్దులు, కోశాదికారి గుండు మహేందర్, కార్యవర్గ సభ్యులుగా యేలగల కుమారస్వామి, బైరి విశ్వనాథం, ఎం. రవికుమార్, బి. శ్రీకాంత్, ఆర్. సాయి, మంచాల మల్లేశం, గౌరవ సలహాదారునిగా మొరిగాడి మహేష్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా పోతుగంటి సంపత్ కుమార్, చింతకింది వెంకటేశ్వర్లు, చింతకింది కృష్ణ, గంగాదరి శ్రవన్‌కుమార్, ఎండీ జహంగీర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ సెమినార్‌ను జయప్రదం చేయాలి

*మోతె, జనవరి 02, (ప్రభాతవార్త):*
సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు జరిగే డీటీఎఫ్ సెమినార్‌ను జయప్రదం చేయాలని డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యన్. రాము అన్నారు. సోమవారం బుర్కచర్ల గ్రామంలో కరప్రతం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట బాలుర ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ శాతవాహన యూనివర్సిటీ సూర్యపల్లి సుజాత హాజరవుతున్నారని ఉపాధ్యాయులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కౌన్సిలర్ సిహెచ్ సింహాద్రి, డీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి అనంతుల వెంకన్న, ఉపాధ్యాయులు కె. విజయలక్ష్మీ, వై. అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలు అరెస్టు



*నూతనకల్, జనవరి 02, (ప్రభాతవార్త):*
పంచాయితీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల హక్కుల కోసం చలో ఇంద్ర పార్కు నిరసన ధర్నాకు సోమవారం వెళ్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, డీసీసీ కార్యదరిశిక కల్లెం కృష్ణారెడ్డి, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొద్దుపల్లి అంజయ్య, మండల నాయకులు మొగుళ్ల వెంకన్న, ఇమ్మారెడ్డి రాజబహదూర్‌రెడ్డి, జటంగి గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:**
మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి తనయుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో ప్రధాన సెంటర్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, సపావత్ పాండునాయక్, రమణయ్య, మజహర్ మొయినుద్దీన్, రాజేందర్‌రెడ్డి, కుక్కడల అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, మేరావత్ మునినాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్,



అమరేందర్‌రెడ్డి, నక్క అనంద్‌బాబు, నకిరేకంటి సైదులు, మల్లారెడ్డి, భానుచందర్‌రెడ్డి, రాంరెడ్డి, చందునాయక్, ముని, సర్దార్‌నాయక్, గోవర్ధన్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

**అనాథ(శమంలో అన్నదాన కార్యక్రమం:**
కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హాలియా పట్టణ ఓబీసీ అధ్యక్షులు కుక్కడాల అంజనేయులు హాలియాలోని అక్షర కిరణం స్వచ్ఛంధ సేవా సొసైటీ మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బొంగరాల ఏసురాజు, గడ్డం రమణయ్య, నామిని సుధాకర్, మేదరి కిరణ్‌కుమార్, గోపాల సూర్యచందర్, బొంగరాల చినమొగులయ్య, మారుపాక నరేష్, బుడిగపాక కిశోర్, గుడిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ నిధులను తక్షణమే విడుదల చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను పక్కదోవ పట్టించిందని తక్షణమే నిధులను విడుదల చేయాలని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిధులను పక్కదోవ పట్టించిందని సర్కార్‌పై ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు ప్రభుత్వ అనుమతి నిరాకరించడం, అదే విధంగా రేవంత్‌రెడ్డిని గృహ నిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం హాలియాలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను కూడా సర్పంచ్‌లకు తెలియకుండా గ్రామ పంచాయతీ ఖాతా నుంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులను మళ్లించడం చాలా దారుణమన్నారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, సపావత్ పాండునాయక్, రమణయ్య, మజహర్ మొయినుద్దీన్, రాజేందర్‌రెడ్డి, కుక్కడల అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, మేరావత్ మునినాయక్, నెర్మటి వెంకట్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు సాజిద్,



అమరేందర్‌రెడ్డి, నక్క అనంద్‌బాబు, నకిరేకంటి సైదులు, మల్లారెడ్డి, భానుచందర్‌రెడ్డి, రాంరెడ్డి, చందునాయక్, ముని, సర్దార్‌నాయక్, గోవర్ధన్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త గౌరు నారాయణ మృతి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:**
ప్రముఖ వ్యాపారవేత్త అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన గౌరు నారాయణ(72) హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. వీరు పాలెం గ్రామంలోని అంజనేయస్వామి అలయ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. కమీషన్ ఏజెంట్‌గా ప్రస్తావని ప్రారంభించి నిడమనూరు మండలం ముకుందా పురంలోని మహేశ్వరీ పారా బాయిల్డ్ రైస్‌మిల్ మేనేజింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తూ గత 35 సంవత్సరాలుగా వీరు సౌమ్యుడుగా ప్రతి ఒక్కరితో సత్సంబంధాలు కొనసాగిస్తూ రైస్‌మిల్ పరిశ్రమలో పలువురికి ప్రత్యక్ష, పరోక్ష సహకారాన్ని అందించే వారు. అదే విధంగా మిర్యాలగూడలోని కనకమహాలక్ష్మి , లక్ష్మిరేవంత్ రైస్‌మిల్‌తో పాటు మరికొన్ని రైస్‌మిల్స్‌లలో



భాగస్థుడిగా కొనసాగుతున్నారు. వీరికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి అంత్య క్రియలు మిర్యాలగూడలో మంగళవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి మృతి పట్ల నల్లగొండ జిల్లా రైస్‌మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, రాష్ట్ర రైస్‌మిల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్షులు గౌరు శ్రీను, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, గుడిపాటి శ్రీనివాస్, మిల్లర్లు రంగా రంజిత్ కుమార్, మంచుకొండ నర్సింహా, బండారు కుశలయ్య, రంగా శ్రీకర్, రేపాల అంతయ్య, లింగయ్య, పేలపూడి బాలకృష్ణ, సూర్యనారాయణ, బుచ్చయ్య, కుక్కడపు రమేష్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, తదితరుతు వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసిఆర్ చిత్ర పటం దగ్ధం

**చౌటుప్పల్, జనవరి 2 ప్రభాతవార్త**



సర్పంచులకు నిధుల విడుదలపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ టి.పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం చౌటుప్పల్‌లో సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లందగిరి బీమయ్య, సుర్వి నర్సింహా, చెక్క లింగస్వామి, భార్గవ్, శ్రీనివాస్, ఊదరి శ్యామ్‌కుమార్, ఖయ్యూం, శామకూర రాజయ్య, నల్ల నర్సింహా, నాగరాజు, శంకర్, జానీబాబు, యాదయ్య, యూసుఫ్, రమేష్, మహేందర్, సందీప్, లింగస్వామి తదితరులున్నారు.

# కన్నుల పండుగగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 2 ప్రభాతవార్త**
ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం తెల్ల వారు జామున వెంకటేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారు దర్శనం ఇచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సుర్కంటి మహేందర్‌రెడ్డి-ఉమ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య, ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, సుర్కంటి కనకారెడ్డి, కానుగు శేఖర్, రాంరెడ్డి, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ తదితరులున్నారు.



# అడపిల్లలను బాగా చదివించాలి : ఎంపీపీ

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:**



అడపిల్లలని బాగా చదివించాలని, 18 సంవత్సరాల లోపు వివాహాలను చేసుకోరాదని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం అన్నారు. సోమవారం ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా కస్తూర్బా పాఠశాలలో కిశోర బాలికలకు బేటి బచావో, బేటి బచావో కార్యక్రమం నిర్వహించగా పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక పెరుగుదల ఉండదని దాని వల్ల పిల్లలు మానసికంగా కృంగిపోవడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పరిశుభ్రమైన నీరు తగినంత ఉన్నప్పుడే చదువులో ఆటలో చురుకుగా ఉంటారని ఎలాంటి రుగ్మతలకు గురికాకుండా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎమ్ఈవో బాలునాయక్, సీడీపీవో గంధం పద్మావతి, ప్రిన్సిపాల్ హైమావతి, సూపర్‌వైజర్స్ రమాదేవి, సరిత, పాఠశాల ఉపాధ్యాయులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# శబరి యాత్రకు వెళ్లిన అయ్యప్ప గురుస్వాములు

**చౌటుప్పల్, జనవరి 2 ప్రభాతవార్త**



శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం మండల దీక్షలు పూర్తి చేసుకుని అయ్యప్ప దర్శనం కోసం వెళ్తున్న కాంసెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామిని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి సత్కరించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల దీక్షలు పూర్తి చేసుకుని పలువురు అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కౌన్సిలర్ కాంసెట్టి శైలజా భాస్కర్‌గుప్తా, రామాలయం చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, అంతటి రాము, ఉప్పు ఆంజనేయులు, ఎలుగుబెల్లి అనిల్, దొడ్డి గణేష్, మెండె మల్లేశం, కుంటల శశికాంత్, రాజేష్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, మలిగె శ్రీను, చింతల సుధాకర్‌రెడ్డి, పందుల రాజేష్, జంగయ్య, సాయిబాబా తదితరులున్నారు.

# కన్నుల పండుగగా కల్యాణోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 2 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో స్వయంభు ఆది మహా విష్ణువు దేవాలయంలో వైకుంఠ ఏకాదశిమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఉత్తర వైకుంఠ ద్వార దర్శనమం, మూల మంత్ర మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాలకు సమీపంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి-పుష్పలత, ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# వైకుంఠద్వారం నుండి భక్తులకు దర్శనమిచ్చిన లక్ష్మీనరసింహుడు



**- మట్టపల్లికి పోటెత్తిన భక్తులు**

**- స్వామివారిని దర్శించుకున్న ఎంపి ఉత్తమ్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

*మట్టంపల్లి జనవరి 2 ప్రభాతవార్త*

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రా ష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు మట్టపల్లికి పోటెత్తారు. వైకుంఠద్వారం నుండి స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రాతఃకాలం నుండి విశేష అర్చనలు, అభిషేకములు జరిగాయి. స్వామివారి వైకుంఠద్వార దర్శనం కన్నుల పండువగా జరిగింది. అనంతరం లక్ష ఆరెపత్రిపూజ, వేదమంత్ర పఠనములు,నాదస్వర కచేరి, వైకుంఠ ఏకాదశి మహత్యం, విరాటపర్వం హరికథ, నాదస్వర కచేరి కార ్యక్రమాలు కను ్నల పండువగా జరిగాయి. సాయంత్రం స్వామివారి గరుడ వాహనసేవ కార్యక్రమం గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం సాయంత్రానికి మట్టపల్లికి భక్తులు పెద్ద సంఖ్య లో చేరుకున్నారు. మాలాధారణ భక్తులు స్వామివారి సేవలో భజన కా ర్యక్రమాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనా ్నరు.ఇరు రాష్ట్రాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర్గం వారు క్యూలైన్ల ఏర్పాటు, మంచినీటి సౌకర్యం , అల్పాహారం, మహిళలకు స్నానాలగదులు, ప్రసాదాల ఏర్పాటు చేశా రు. ఆర్టీసి వారు వచే ్చ భక్తులకు





హుజూర్‌నగర్, కోదాడ, మిర్యాలగూడ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రాంతం నుండి ప్రతే ్యక బస్సులు ఏరా ్పటు చేశారు. దేవాలయ ప్రాంగణంలోని వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాల నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సిమెంట్ పరిశ్రమల వారు అలా ్పహారం, మజ్జిగ ప్యాకెట్లు, మంచినీటి సౌకర్యం ఏరా ్పటు చేశారు. హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ రవి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏరా ్పటుచేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,ఆలయకార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, దేవాలయ అర ్చకులు అద్దెపల్లి లక్ష్మణాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణా చార్యులు, లక్ష్మీనర్సి ంహమూర్తి, ఆంజనేయా చారు ్యలు పాల్గొనా ్నరు.

**దేవాలయ అభివృద్ధికి ఎల్లప్పుడు సహకారం ..**

**- నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనర్సి ంహస్వామి ఆలయఅభివృద్ధికి సహకారం అందిస్తున్నానని నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం వైకుంఠఏకాదశి సందర్భంగా ఆయన సతీమణి,కోదాడమాజీ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గంవారు ఆలయమర్యాదలతో స్వాగతం ప లికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా, ఎంపిగా ఏ పదవిలో ఉన్నా ఆలయ అభివృద్ధికి పెద్దపీట వేశానన్నారు. రా ష్ట్రంలో మట్టపల్లి ప్రత్యేక గుర్తింపు పొందేందుకు, ఆలయం పులిచింతలముంపుకు గురికాకుండా సుమారు రూ.10 కోట్లతో ఆలయం చుట్టూ రెండు కరకట్టలు నిర్మించడం జరిగిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృ ష్ణానదిపై హై లెవల్ వంతెన నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల బీడు భూము లను సాగులోకి తెచ్చేందుకు వందల కోట్లతో ఎత్తిపోతల పథకాలను నిర్మించడం జరిగిందని అన్నారు. ఆయన వెరెట పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజునాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, రాంశెట్టి అప్పారావు, సక్రునాయక్, సైదులు, వంటిపులి శ్రీను, పాలకీడు ఎంపిపి గోపాల్, మహా ల క్ష్మమ్మ, మహేష్, కోతి సంపత్‌రెడ్డి, శ్రవణ్, భాస్కర్‌నాయక్ తదితరులున్నారు.

**నృసింహుని దర్శించుకున్న కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్..**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోదాడ ఎమె ్మల్యే బొల్లం మల్లయ్య యాదవ్ లక్ష్మీనర్సి ంహస్వామిని దర్శించుకున్నారు. ఆలయ పాలకవర్గం వారు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలలో పాల్గొనా ్నరు. ఆయన వెంట జడ్‌పిటిసి జగన్‌నాయక్, ఎంపిపి పార్వతి కొండానాయక్, లక్ష్మీవెంకటనారాయణ, రామారావు తదితరులున్నారు.

# ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

*చిట్యాల రూరల్, జనవరి 02 ప్రభాతవార్త*

2023 కొత్త ఆంగ్ల ఏడాదిని పురస్కరించుకుని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆంగ్ల నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కొత్త సంవత్స రంలో ప్రజలు ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలన్నారు. సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా పురోగమిస్తుందన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు కురవాలని, నియోజకవర్గంలో ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేష్, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకింది తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శి తోటకూరి లింగస్వామి, ఎస్ఎంసి వైస్ ఛైర్మన్ నీలకంఠం నరేష్, వార్డు సభ్యులు



తెలుసూరి లింగయ్య, గుండెపూరి చంద్రయ్య, చేపూరి బాబూరావు, భవాని, ఏరు ్పల దామోదర్, తోటకూరి లక్ష్మమ్మ, సిలివేరు శివయ్య, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనలో ఆలయలకు పూర్వ వైభవం

*కోదాడ రూరల్, జనవరి 02 ప్రభాతవార్త*

టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఆలయాలకు పూర్వ వైభవం వచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక సీతారామచంద్రస్వామి, రంగనాధస్వామి ఆలయంల్లో ఉత్తర ద్వార దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్ల రూపాయల వ్యయంతో ఆలయాల పునర్నిర్మాణానికి ఖర్చు చేసూ ్త ప్రజలకు ఆలయాలపై విశా ్వసం పెంచుతుందన్నారు. దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అన్నారు. భగవంతుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు



స్వీకరించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, పైడిమర్రి సత్యబాబు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, వంటిపులి రమా శ్రీనివాస్, సామినేని నరేష్, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, నవీన్‌రెడ్డి, రంగయ్య, రాధాకృష్ణమూర్తి, మధు, కొల్లు శత్రుఘ్న, రఘు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళి చిత్రపటానికి నివాళులర్పించిన సూర్యాపేట డీఎస్పీ

*హాలియా, ప్రభాతవార్త. జనవరి 2:*

హాలియా మున్సిపాలిటీ మూడో వార్డుకు చెందిన ఒప్పంద అధ్యాపకులు, సీనియర్ మాజీ జర్నలిస్ట్ కుక్కడాల చంద్రమౌళి ఇటీవల మృతి చెందడంతో సూర్యాపేట డీఎస్పీ నాగభూషనం సోమవారం చంద్రమౌళి నివాసంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చంద్రమౌళి సోదరుడు కుక్కడాల అంజనేయులకు మనో ధైర్యాన్ని కల్పించారు.



# కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్న మంత్రి హరీష్‌రావు

*మర్రిగూడ, జనవరి 02 ప్రభాతవార్త*



గత కొంత కాలం కిందట మండల కేంద్రంలో నిర్మించిన సామాజిక వైద్యశాల ప్రారంభానికి ఎట్టకేలకు ముహూర్తం కుదిరింది. సదరు సామాజిక ఆరోగ్య కేంద్రం(కమ్యూనిటీ హెల్త్ సెంటర్)ను నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి, డిసిహెచ్ఎం డాక్టర్ మాతృ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రారంభంతో చింతపల్లి, మాల్, నాంపల్లి, గుర్రంపోడు, చండూరు మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి.

# మండల విద్యాధికారినిగా ఆశ్రిత

*నూతనకల్, జనవరి 02, ప్రభాతవార్త:*



మండల వైద్య అధికారినిగా ఆశ్రిత సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఆమె గత రెండు సంవత్స రాలుగా జిజి సూర్యా పేటలో కాంట్రాక్ట్ వైద్యునిగా పనిచేసి రెగ్యులర్ డాక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# అక్రమ అరెస్టులకు నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*మునుగోడు, జనవరి 02 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై ప్రధానంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిల నిధుల సమస్యలపై హైద్రాబాద్‌లో ధర్నాకు వెళ్లకుండా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువసేన నియోజకవర్గ కన్వీనర్ సురిగి నరసింహగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలపై పట్టించుకోకుండా ప్రశ్నించే గొంతుకలను అణచివేతకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి ప్రజా సమస్యలపై పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీమనపల్లి సైదులు, నాయకులు నిమ్మల స్వామి, ముచ్చపోతుల నర్సింహ, ఆరేళ్ల సైదులు, నక్క వెంకన్న, సింగం స్వామి, ఈరడి సత్యనారాయణ, దాటి వెంకటేశ్వర్లు, గోవర్ధన్, మాసరాజు, జనగాం రాము, బోయపెల్లి శ్రీను, యాసరంగి దినేష్, మేకపాటి ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*నల్లగొండ టౌన్, జనవరి 02 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం తెలంగాణ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్‌కు, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డిలకు మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నాయకులు, నాలుగవ తరగతి ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ సీఈవో కాంతమ్మ, ఏపాల సత్యనారాయణరెడ్డి, కొప్పు రాంబాబు, నరేందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*మునుగోడు, జనవరి 02 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై ప్రధానంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిల నిధుల సమస్యలపై హైద్రాబాద్‌లో ధర్నాకు వెళ్లకుండా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద టిపిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా యువసేన నియోజకవర్గ కన్వీనర్ సురిగి నరసింహగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యలపై పట్టించుకోకుండా ప్రశ్నించే గొంతుకలను అణచివేతకు గురి చేయడం సరికాదని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి ప్రజా సమస్యలపై పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బీమనపల్లి సైదులు, నాయకులు నిమ్మల స్వామి, ముచ్చపోతుల నర్సింహ, ఆరేళ్ల సైదులు, నక్క వెంకన్న, సింగం స్వామి, ఈరడి సత్యనారాయణ, దాటి వెంకటేశ్వర్లు, గోవర్ధన్, మాసరాజు, జనగాం రాము, బోయపెల్లి శ్రీను, యాసరంగి దినేష్, మేకపాటి ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

*భువనగిరి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :*



వైకుంఠ ఏకాదశి సందర్భంగా పట్టణంలోని పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ఉత్తర ద్వారం ద్వారా సీతారాముల దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయాన్నే మహాన్యాస రుద్రాభిషేకం, భక్తులచే అభిషేక కార్యక్రమాలు జరిగాయి. అనంతరం స్వామివారికి అన్నపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణరావు ఆలయ ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ, పుట్టపాక భీష్మ, అన్నదాన దాత బడే వెంకటేశ్, కుటుంబ సభ్యులు, సేవకులు ఉపెందర్, దేవేందర్, బాలరాజు, జగన్, సంతోష్, శంకర్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయంలో...

వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్థానిక శబరినగర్‌లోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో ఉదయం భూదేవి విష్ణుమూర్తులకు ఆవుపాలు, ఆవు నెయ్యి, తేనె, పెరుగు, పాలు, చెక్కరి, కాజు, బాదం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి, విష్ణుమూర్తిలకు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేశ్, అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, సెక్రెటరీ దిండి సత్యం, ట్రెజరర్ శ్యాంఘటాని, మాజి చైర్మన్ మంచాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చింత రవి, సుధాకర్ గౌడ్, ఉపేష్ మరియు భక్తులు, స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు.

## గ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం అడ్డుకట్ట

*భువనగిరి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం అడ్డుకట్టవేస్తుందని భువనగిరి సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం టిపిపిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు ధర్నాచౌక్ ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న నిరసన ధర్నాకు కృష్ణారెడ్డితోపాటు కూనూరు ఎంపిటిసి పాశం శివానంద్, వీరవెల్లి సర్పంచ్ కల్పన శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిమినేటి సురేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లకు నిధులు ఇవ్వకుండా గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతుందని, అభివృద్ధి కోసం సర్పంచ్‌లు ప్రైవేట్ సంస్థల వద్ద అప్పులు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.



## ఘనంగా కుందూరు రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలు

*నిడమనూరు, జనవరి 02 ప్రభాతవార్త*



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు, టిపిసిసి కార్యదర్శి కుందూరు రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, రామేశ్వర మట్టారెడ్డి, శివ మారయ్య, నర్సింగ్ విజయ్‌కుమార్, విశ్వనాధుల రాణి రమేష్, భాస్కర్, లక్ష్మీనారాయణ, సతీష్, పోలే రవి, యాకోబు, యాదగిరి, వీరేశం, తుకారాం, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తెలుగు తేజం...

**విశిష్ట సేవా పురస్కారానికి ఎంపికైన ఆదర్శ ఉపాధ్యాయుడు**

*నిడమనూరు, జనవరి 02 ప్రభాతవార్త*



పుడమి సాహితి వేదిక నల్లగొండ వారి ప్రతి సంవత్సరం వివిధ రంగాలలో విశిష్ట కృషి చేసిన వ్యక్తులకు ఇచ్చే జాతీయ పురస్కారానికి 2023కు గాను మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కుక్కడపు శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ పురస్కారాన్ని పుడమి సాహితీ వేదిక వారు చిట్యాలలోని రాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో అందజేయనున్నారని తెలియజేస్తూ ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిలుముల బాల్‌రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్ రంజిత, ఉపాధ్యాయులు అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*నిడమనూరు, జనవరి 2 ప్రభాతవార్త*

సర్పంచ్‌ల నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసన చేపట్టిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తదితర నాయకులను గృహ నిర్బంధం చేశారని, వారికి మద్దతు తెలిపేందుకు హైద్రాబాద్‌కు వెళ్తున్న కాంగ్రెస్ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలను సోమవారం అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, ముంగి శివమారయ్య, ఉట్కూరు సర్పంచ్ నర్సింగ్ విజయ్‌కుమార్, ఎంపిటిసి విశ్వనాధుల రాణి రమేష్, కొత్తపల్లి యాదగిరి, లక్ష్మీనారాయణ, సైదులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*నాంపల్లి, జనవరి 02 ప్రభాతవార్త*

టిఎస్ యుటిఎఫ్ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసి ఎలుగోటి వెంకటేశ్వరరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి ఉన్నతికి తోడ్పడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో గురువారావు, ప్ర ధా నో పాధ్యాయులు సంజీవరావు, నారాయణ, నక్క చంద్రశేఖర్, చవ్వా సైదిరెడ్డి, ఈదా శేఖర్, ఎదుళ్ల రాములు, పానగంటి వెంకటయ్య, తిప్పని యల్లారెడ్డి, గాదెపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :*



ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 ఫిర్యాదులను ప్రజల నుండి ఆమె స్వీకరించారు. ఇందులో రెవెన్యు శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 5, విద్యాశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా ఏరియా ఆసుపత్రి, ట్రాన్స్‌కో, భువనగిరి మున్సిపాలిటి, ఆలేరు మున్సిపాలిటి, అటవీశాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజవాణి ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టరేట్ పరిపాలన అదికారి ఎం.నాగేశ్వరాచారి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జైని మల్లయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

భువనగిరి టౌన్, జనవరి 02 (ప్రభాతవార్త) :
సాయుధ పోరాటంలో సమరసేనానిగా పనిచేసిన జైని మల్లయ్య గుప్తా స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఎం సీనియర్ నాయకులు జి.రఘుపాల్ పిలుపునిచ్చారు. సోమవారం దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భువనగిరి సుందరయ్య భవన్‌లో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు జైని మల్లయ్య గుప్తా సంస్మరణ సభ ట్రస్ట్ చైర్మన్ గూడూరు అంజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథులుగా జి.రఘుపాల్ పాల్గొని మాట్లాడుతూ భువనగిరి కేంద్రంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వన్న భూమి,భుక్తి,వెట్టివారికి విముక్తి కొరకు జరిగిన పోరాటంలో రేణిగుంట చింతలపూడి రామ్‌రెడ్డి దళంలో దళసభ్యుడిగా చేరి పోరాడిన చరిత్ర మల్లయ్య సొంతమని అన్నారు. జమిందార్, జాగీర్దార్ల దోపిడి, పీడనపై రైతులను భూస్వామ్య వ్యతిరేక పోరులో ముందుండి నడిచిన ఘనత మల్లయ్యదని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్‌లు మాట్లాడుతూ




సామాజిక, ఆర్థిక సమస్యలపై సంగటిత ఐక్య పోరాటాల ద్వారా ఎదుర్కొవాలని జైని మల్లయ్య స్ఫూర్తితో 11వ ఆంధ్రమహాసభకు ఆతిథ్యం ఇచ్చిన భువనగిరికి ఘనమైన చరిత్ర ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, బీఎస్పి జిల్లా నాయకులు బట్టు రాంచంద్రయ్య, వ్యకాస జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహా, డిఎంఎంటి కోశాధికారి మాటూరి బాలరాజ్, ట్రస్ట్ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బట్టుపల్లి అనురాధ, సిపిఐ జిల్లా నాయకులు ఏషాల అశోక్, రైతు సంఘం అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, గడ్డం వెంకటేశ్, వనం రాజు, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మంగ నరసింహులు, కల్లూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

భువనగిరి టౌన్, జనవరి 02 (ప్రభాతవార్త) :
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులతో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యూజె ఐజెయు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా అధ్యక్షులు యంబ నర్సింహులు మాట్లాడుతూ భువనగిరి, చౌటుప్పల్ టోల్‌గేట్ వద్ద జర్నలిస్టుల వాహనాలకు టోల్ రుసుము మినహాయించాలి, అనర్హులకు జారీ చేసిన అక్రిడేషన్‌లపై పునఃసమీక్షించాలని పేర్కొన్నారు. అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు యాదగిరిగుట్ట స్వామివారి ప్రత్యేక దర్శనం, వసతి కల్పించాలి, దళితబంధులో దళిత జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరాటి రవి, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్, పట్టణ కార్యదర్శి ఎండి.జమాలుద్దిన్, నాగరాజు, మల్లేశం, చరణ్, ఇసాక్, లక్ష్మీనారాయణ, బుగ్గ శ్రీనివాస్, కుమార్, కిషన్, శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# టిఎస్‌యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణ

భువనగిరి టౌన్, జనవరి 02 (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా డైరీ మరియు క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, అందరికీ నాణ్యమైన, సమానమైన, గుణాత్మకమైన విద్య అందేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో విద్యారంగ పరిరక్షణలో టిఎస్ యుటిఎఫ్ కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చెర్ల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వెంకటాచారి, జిల్లా కార్యదర్శులు కె.రాజగోపాల్, ఈ.సరోజ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీవి రమణరావు, సభ్యులు జి.బాలయ్య, జిల్లా గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ బి.నర్సిరెడ్డి, ఎస్.విజయలక్ష్మి, కె.వెంకన్న, పి.సుదర్శన్‌రెడ్డి, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ పునఃనిర్మాణానికి గోలి పింగల్‌రెడ్డి విరాళం అందజేత



బీబీనగర్, జనవరి 02 (ప్రభాతవార్త) :
మండలంలోని వెంకిర్యాల గ్రామంలోగల లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ రాజగోపురం, విమాన గోపురం పునఃనిర్మాణం కొరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్‌రెడ్డి, జెడ్పిటిసి గోలి ప్రనితలు రూ.2 లక్షల 16 విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రావమల్ల శ్రీనివాసులు, బీబీనగర్ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బచ్చు అశోక్‌కుమార్, బూర్గుపల్లి సద్దన, మద్ది రామాంజనేయులు, ఉప్పలాచారి, డబ్బీకార్ రాజేశ్వర్, ముడుపు రాఘేష్, లక్ష్మీనారాయణ, బానుప్రసాద్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి

గుండాల, జనవరి 02 (ప్రభాతవార్త) :



ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గుండాల మండలంలోని ప్రధాన ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము నుండే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పిల్లా పాపలను చల్లగా చూడాలంటూ పురోహితులతో ప్రత్యేక అర్చన కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# స్కూల్ అభివృద్ధికి కెనరా, లీడ్ బ్యాంకుల ఆర్థిక సహాయం

భువనగిరి టౌన్, జనవరి 02 (ప్రభాతవార్త) :




కెనరా బ్యాంకు, లీడ్ బ్యాంకు భువనగిరి బ్రాంచ్‌వారు సిఎస్ఆర్ యాక్టీవిటీలో భాగంగా భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం మండల ప్రజాపరిషత్ హైస్కూల్ అభివృద్ధికి రూ.65000 విలువగల చెక్కును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డికి సోమవారం అందజేశారు. ఎస్‌సిడి ప్రొజెక్టర్, డిజిటల్ క్లాస్‌రూమ్ కొరకు ఈ చెక్కును అందజేసినట్లు తెలిపారు. కొత్త సంవత్సరం పురస్కరించుని కలెక్టర్‌ను కలిసి పిల్లల కొరకు పెన్నులు, పుస్తకాలు, బెడ్‌షీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఉపేందర్‌రెడ్డి, కెనరా బ్యాంకు తరపునుంచి ఎస్‌డిఎం రామకృష్ణ, భువనగిరి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ కుమార్, లీడ్ బ్యాంక్ ఆఫీసర్ సత్యేందర్, సాయిరెడ్డి, రఫిఅహ్మద్ పాల్గొన్నారు.

# యూత్‌కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

మోత్కూర్, జనవరి 02 (ప్రభాతవార్త) :



గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు పూర్తిస్థాయిలో అధికారాలు కల్పించి నిధులు మంజూరు చేయాలని పిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు ధర్నా చౌక్ కార్యక్రమానికి వెళ్తున్న మోత్కూర్ యూత్ కాంగ్రెస్ నాయకులను సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కారుపోతుల వెంకన్న మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నాచౌక్ కార్యక్రమానికి వెళ్తున్నవారిని పోలీసులు అరెస్టు చేయడం అమానుషమని అన్నారు. సర్పంచ్‌లకు నిధులు కేటాయించకుండా రాజీవ్‌గాంధి, పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్దిచెప్పాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం నుండి 15వ ఫైనాన్స్ నుండి వచ్చిన డబ్బులను దారి మళ్లించి సర్పంచ్‌లను మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చేడె మహేందర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మందుల సురేష్, మండల కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అవిశెట్టి కిరణ్, పట్టూరి అంజయ్య, బందారపు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ టవర్ లైన్ ఏర్పాటు చేయాలి

భువనగిరి టౌన్, జనవరి 02 (ప్రభాతవార్త) :



భువనగిరి పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న పురాతన విద్యుత్ లైన్‌ను తీసివేసి నాణ్యతతో కూడిన టవర్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరేట్‌లో ఏవో ఓ.నాగేశ్వర్‌రావుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంచం రాజు, విజయ్, బస్వరాజ్, జగదీష్ యాదవ్, భీమ్‌రాజులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*బీబీనగర్, జనవరి 02 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంతోపాటు రహీంఖాన్‌గూడెం వెంకటేశ్వరస్వామి ఆలయం, మహాదేవపురం వేణుగోపాలస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి గోలి ప్రనితా పింగల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మంచాల రవికుమార్, దండెబోయిన స్వామి, రాపాక జంగయ్య, టంటం జహంగీర్, బొర్ర సంతోష రమేష్ తదితరులు ఉన్నారు.

కొండమడుగులో..

కొండమడుగు గ్రామంలోని శ్రీసితా రామ లింగేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటి చైర్మన్ దేశం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ కడెం లత రాజేస్‌బాబు, మాజి చైర్మన్‌లు బాషబోయిన పెంటయ్య, గార్లపాటి కృష్ణమూర్తి, నాయకులు చింతల సుదర్శన్‌రెడ్డి, పెంటబోయిన ఎట్టెయ్య, దేవస్థాన కమిటి కార్యదర్శి అరిగె పోచయ్య, ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమాచారి, సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయున్ని పరామర్శించిన 143 జిల్లా నాయకులు

*మోత్కూర్, జనవరి 02 ప్రభాతవార్త :*



మోత్కూర్ మున్సిపాలిటి పరిధిలోని నమస్తే తెలంగాణ పాత్రికేయులు గుంటి ఐలయ్య తండ్రి గత కొద్దిరోజుల క్రితం మృతిచెందారు. వారి కుటుంబాన్ని 143 యూనియన్ జిల్లా నాయకులు గుంటి ఐలయ్య తండ్రి రామనర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ 143 జిల్లా నాయకులు జూకంటి అనీల్, దుడుక రామకృష్ణ, కేతావత్ తిరుపతి నాయక్, కురిమిల్ల రాజు, మోత్కూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మోత్కూర్ ప్రదీప్ శర్మ, పంగ నర్సింగరావు, కూరెళ్ల వెంకట్, ఈదులూరి కృష్ణ, గౌలికర్ యుగెందర్, కూరెళ్ల విష్ణు, దబ్బెటి రమేష్, మోత్కూర్ రమేష్, అవిశెట్టి యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# రామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

*మోత్కూర్, జనవరి 02 ప్రభాతవార్త :*



ప్రతీ సోమవారం సాంప్రదాయబద్దంగా నిర్వహించే శ్రీ రామ లింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు గుండెగోని రాంచంద్రుగౌడ్, మోత్కూర్ ఎస్సై జానకీరాంరెడ్డి, మౌనికారెడ్డి దంపతుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై జానకీరాంరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థాన కమిటి చైర్మన్ ఎస్సై దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బయ్యాని రాజు, లోడె యాదగిరి, పోల శ్రీనివాస్, కోమటి జనార్ధన్, పట్టూరి అంజయ్య, బొల్లెపల్లి సీతయ్య, గుండా రవి, ఉయ్యాల అంజయ్య, మరిపల్లి రంగయ్య, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

# భవనరుషి కాలనీ కులసంఘ ఎన్నికలు

*భూదాన్‌పోచంపల్లి, జనవరి 02 ప్రభాతవార్త :*

పురపాలక కేంద్రంలోని భవనరుషి పేట కాలనీకి చెందిన పద్మశాలి కుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడవేరు చంద్రమౌళి, సీత సత్యనారాయణ, రుద్ర పాండురంగా శాస్త్రి, బల్ల దుర్వాసులు, రుద్ర శ్రీశైలైం, చెన్న కేషవులు, శ్రవణ్‌కుమార్ హాజరై నూతన కాలనీ పద్మశాలి కులసంఘ ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షులుగా భారత గరి, ఉపాధ్యక్షులుగా పగడాల పాండు, ప్రధాన కార్యదర్శి కోడి బాలరాజు, సహాయ కార్యదర్శి పెండెం బానుప్రకాష్, కోశాధికారిగా బోగ నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా నాగయ్య, వీరేశం, బింగి రాజు, వైకుంఠం రమేష్, గుండు రవీందర్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గంచే ప్రమానస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, దేవరాయ కుమార్ పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన

# లక్ష్మినారాయణ దేవస్థానం

*భూదాన్‌పోచంపల్లి, జనవరి 02 ప్రభాతవార్త :*



తొలి ఏకాదశి సందర్భంగా పురపాలక కేంద్రంలోని లక్ష్మినారాయణస్వామి దేవస్థానం సోమవారం బక్తులతో కిటకిటలాడింది. దేవాలయ చైర్మన్ అంకం యాదగిరి ఆద్వర్యంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పట్లు చేసి అన్ని రకాల వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి బోగ రఘు, డైరెక్టర్లు వనం ఉబయాకర్, చేరాల ప్రకాష్, గుర్రం రామకృష్ణ, చిట్టిపోలు లక్ష్మికాంత్, జానకీరాం, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.కనుముకులలో...

భూదాన్‌పోచంపల్లి రూరల్‌మండలంలోని కనుముకుల గ్రామంలో వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జెడ్పిటిసి, ఆలయ చైర్మన్న కోట పుష్పలత మల్లారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో ఉత్తర ద్వారా దర్శనం కోసం పూలతో సందరంగా అలంకరించి ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజాము నుండి స్వామివారి దర్శనం కోసం భక్తులు పెద్దసంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం యాదవ్, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, ఎంపిటిసి ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి పర్వదినం

*కట్టంగూర్, జనవరి 2 ప్రభాతవార్త*



వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను సోమవారం మండల వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెల్లవారుజామునుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీనారాయణస్వామి వారితోపాటు గోదా సమేత వెంకటేశ్వరస్వామి వారి విగ్రహమూర్తులకు అభిషేకాలు నిర్వహించి అనంతరం ఉత్తర ద్వారం ద్వారా నారాయణస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహజంచి మొక్కులు తీర్చుకున్నారు. వైకుంఠ వేడుకలను పురస్కరించుకొని ఆలయాన్ని మామిడి, అరటి, కొబ్బతి తోరణాలతో ముస్తాబు చేశారు.ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్,ఆలయ కమిటీ సభ్యులు కోమటి భాస్కర్, మీలా వేణుమాధవ్, మిట్టపల్లి శివశంకర్, ఇల్లెందుల కృష్ణమూర్తి, రెడ్డిపల్లి సైదులు, బండారు అరుణ్, కడవేరు మల్లిఖార్జున్, ఇల్లెందుల రాంమూర్తి, కాపుగంటి కిషన్‌రావు పాల్గొన్నారు.


# సాగర్ ఎడమ కాలువలో యువకుడి గల్లంతు

*వేములపల్లి, జనవరి 2 ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం వేములపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన గొట్టిపర్తి లక్ష్మణ్(35) గత 20ఏళ్లుగా నల్లగొండ పట్టణంలో నివాసముంటూ ఆటో కొనుగోలు చేసి ఆన్‌లైన్ కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. వృత్తిరీత్యా సోమవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం దోసపాడు గ్రామంలో డెలివరీ ఇచ్చి తిరుగు ప్రయాణంలో వేములపల్లి మండలం రావులపెంట గ్రామ సమీపంలో బహిర్భూమికి వెళ్లి వచ్చి నాగార్జునసాగర్ ఎడమకాలువలో దిగి ప్రమాదవశాత్తు జారి కాలువలో పడి నీటి ప్రవాహానికి కొట్టుకుని పోయాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో గల్లంతైన వ్యక్తి ఆచూకీ కోసం వెతుకుతున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ప్రేమ్‌సింగ్ తెలిపారు.

# సావిత్రిభాయి పూలే అవార్డుకి మండల ఉపాధ్యాయురాలు ఎంపిక

*హుజూర్‌నగర్ జనవరి 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రస్థాయి శ్రీమతి సావిత్రిభాయి పూలే అవార్డ్ 2023కు పట్టణంలోని సీతారాంనగర్ ప్రాధమిక పాఠశాలలో పని చేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు వలిశెట్టి రాణి ఎంపికయాయ్యరు. వీరు గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయవృత్తిలో నిబద్దతగా పని చేస్తూ అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నతమైన స్థానాలకు అందించినందుకు గాను వీరికి ఈ అవార్డ్ దక్కింది. ఈనెల 3న హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరుగు సన్మాన కార్యక్రమంలో అందుకుంటున్న సందర్భంగా మండల విద్యాధికారి భూక్యా సైదానాయక్, పిఆర్‌టియు అధ్యక్షులు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బోళ్ల కవిత, ఎస్‌టియు అధ్యక్షులు బూర వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కోటగిరి శివయ్య, యుటిఎఫ్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మండలంలోని ప్రధానోపాధ్యా యులు,ఉపాధ్యా యులు అభినందనలు తెలియజేశారు.

# ఈనెల 6న కెటిఆర్ పర్యటనను జయప్రదం చేయండి

*నేరేడుచర్లరూరల్ జనవరి 2 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభం చేయడానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌పర్యటనను జయ ప్రదం చేయాలని నేరేడుచర్ల మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అరబండి సురేష్‌బాబుఅన్నారు.నేరేడుచర్ల మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్యతో కలిసి మాట్లాడుతూ హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించడానికి పర్యటిస్తున్న సందర్భంగా అన్ని గ్రామాల టిఆర్‌ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు

# ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు

*నేరేడుచర్లరూరల్ జనవరి 2 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని దిరిశించర్ల గ్రామంలోని శివాలయం, రామలింగేశ్వరస్వామి దేవాలయాలు, కోదండరామ స్వామి దేవాలయంలలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అన్నంబొట్ల ప్రణయ్‌కుమార్‌శర్మ, శ్రీనివాసాచారు ్యలు, ఎంపిటిసి తాళ్లూరి లక్ష్మినారాయణ, నవీన్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

## -ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి అభివృద్ధి నిధులు రూ.10లక్షల కెటాయింపు

*వేములపల్లి, జనవరి 02 (ప్రభాతవార్త):* తెలంగాణ శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి అభివృద్ధి నిధులు రూ.10లక్షల వ్యయంతో మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు సోమవారం వేములపల్లి ఎంపీపీ పుట్టల సునీతకృపయ్య, వైస్ ఎంపిపి పాదూరు గోవర్ధనశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి చల్లబొట్ల చైతన్యప్రణీత్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేములపల్లి మండల కేంద్రంలో అసౌకర్యాల నడుమ కొనసాగుతున్న అంగన్‌వాడీకి కేంద్రానికి నూతన భవన నిర్మాణం నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తన అభివృద్ధి నిధుల నుండి పది లక్షల రూపాయలు అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి కెటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, వైస్ ఎంపిపి చల్లబొట్ల చైతన్యలు ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి, పార్లమెంట్ సభ్యుడు ఎర్రమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించి ఆదర్శ మండలంగా ఏర్పాటు చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఎంపిడిఓడిఓ నరసింహ, రైతు సంఘం నాయకుడు పాల్వాయి రాంరెడ్డి, మాడ్గులపల్లి మండల సిపిఎం పార్టీ కార్యదర్శి రోండి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి రావు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రెగట్టే రవీందర్‌రెడ్డి,



గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు లతీఫ్, పంచాయతీ రాజ్ ఏఈ ఆదినారాయణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునీత, అంగన్‌వాడీ టీచర్స్ రజిత, శోభ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

*నేరేడుచర్లరూరల్ జనవరి 2 (ప్రభాతవార్త*



అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారి డా.కళ్యాణచక్రవర్తి అన్నారు. నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సమీకృత ఆరోగ్య కార్యక్రమంపై అవగాహనలో మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన మహిళలకు నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌లు రావడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలలో పాల్గొని పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి హరికిషన్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# భీంరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి సభను విజయవంతం చేయండి

*తిరుమలగిరి జనవరి 2 (ప్రభాతవార్త*

ఈనెల 9న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి ఉత్సవాలసభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటి సభ్యులు వరికుప్పల వెంకన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలో సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శత జయంతి వారోత్సవసభ జయప్రదం చేయడానికి బిఎన్.రెడ్డి అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వామపక్ష సామాజిక రాజకీయ నాయకులతోపాటు మేధావులు, రచయితలు, కవులు, కళాకారులు, బిఎన్ అనుచరులు, కుటుంబ సభ్యులు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ



నాయకులు కొత్తగట్టు మల్లయ్య, ఎస్‌కె.నజీర్, కడెం లింగయ్య, తన్నీరు రాంప్రభు, నలుగూరి రమేష్, పత్తేపురం యాదగిరి, వేముల పెదనర్సయ్య, నాగార్జున, అశోక్, మహేష్, సోమన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిభాయి పూలే కరపత్రం ఆవిష్కరణ

*తిరుమలగిరి జనవరి 2 (ప్రభాతవార్త*




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతి కార్యక్రమంకరపత్రం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్‌జిల్లా ఉపాధ్యక్షులు ఆనందభాస్కర్ మాట్లాడుతూ నేడు సూర్యపేట జిల్లా కేంద్రంలో జరిగే సావిత్రిభాయి పూలే జన్మదినం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో జరిగే సెమినార్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడిపాటి నరేష్, జి.వెంకటేశ్వర్లు, ఉమారాణి, రవికుమార్, హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ముక్కోటి సంబరాలు

*హుజూర్‌నగర్‌రూరల్ జనవరి 2 (ప్రభాతవార్త*




మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా శ్రీరుక్మిణ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామిగోదాదేవి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు యరగాని నాగన్నగౌడ్, ఆలయసిబ్బంది గోవిందరెడ్డి, రమేష్, కిరణ్, ఉపేందర్, ఆలయ అర్చకులు, గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఇంటిలో బంగారం చోరీ

*చింతలపాలెం జనవరి 2 (ప్రభాతవార్త*

తన ఇంటిలో 8 తులాల బంగారం చోరీకి గురైనట్లు మండలకేంద్రానికి చెందిన ఉస్తేల పెద వెంకటరెడ్డి సోమవారం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించాడు. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం 10 గంటల సమయంలో తన తమ్ముడి మనవరాలి అన్నప్రాసన కార్యక్రమానికి వెళ్లి సుమారు మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇంటికి



వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని, ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా ను పగులకొట్టి దానిలో ఉన్న 8 తులాల బంగారంను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారన్నారు. ఇట్టి విషయ మై ఉస్తేల వెంకటరెడ్డి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

# ఉత్తర ద్వార దర్శనంతో ఘనంగా పూజలు

*తిరుమలగిరి జనవరి 2 (ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో, మున్సిపాల్టీకేంద్రంలో ఆలయాలు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తరద్వారం ద్వారా భక్తులు ఆలయాలు దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి రోజు భక్తులు ఉత్తర ద్వారం గుండా వెళ్లి అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలహిల్స్, సాయిబాబా గుడి, పాత గ్రామంలో శివాలయం, గుట్టపై వెంకటేశ్వరస్వామి ఆలయం, గణేష్ టెంపుల్, జలాల్‌పురం, గుండెపురి గ్రామాలలో ఆల యాలు భక్తులకు దర్శనమివ్వడంతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అందరి సమన్వయంతో మండలాభివృద్ధి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, జనవరి 2 (ప్రభాతవార్త*

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కారిణి గారపాటి జ్యోతిలక్ష్మి అధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. అనంతరం కార్యాలయ



సిబ్బందికి అభినందనలు తెలియజేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మండలంలోని అన్ని గ్రామాలాభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ లక్ష్యాలనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా కార్యాచరణకు పూనుకోవాలన్నారు. అందరి సమన్వయ సహకారంతోనే మండల అభివృద్ధి సాధ్యమని, తద్వారా జిల్లాలోనే మండలాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, ఎపిఓ పయిమర్రి శిరీష, ఇసి కళావతి, టిఎలు రేణుక, రాజేశ్వరి, అండాలు, జూనియర్ అసిస్టెంట్లు ఫిరోజ్, పోషయ్య, సిబ్బంది మిట్టపల్లి కిరణ్, పృధ్వీ, కాంతోజు నరిసింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

*తిరుమలగిరి జనవరి 2 (ప్రభాతవార్త*

ఈనెల 8, 9, 10న జరిగే జర్నలిస్ట్‌ల జాతీయ ప్లీనరీ మహాసభలను విజయవంతం చేయాలని టియుడబ్ల్యుజె హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షులు సులుగూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొమ్మిడి సుధీర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌లోని పటాన్‌చెరువు వద్ద జరిగే ఈ ప్లీనరీకి జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ట్రాక్టర్ ఫుల్ వీల్స్‌తో రోడ్లపై తిప్పవద్దు

*తిరుమలగిరి జనవరి 2 (ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలోని రోడ్లపై రైతులు ఫుల్ వీల్స్‌తో ట్రాక్టర్లు తిప్పవద్దని పంచాయితీ రాజ్ ఏఈ పి.రవికుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు, ట్రాక్టర్ యజమాను లు రోడ్లపై ఫుల్‌వీల్స్ తిప్పడం నిషేధమని, వీటిని తిప్పడం వలన రోడ్లు దెబ్బతింటాయని చెప్పారు. రైతులు,ట్రాక్టర్ల యజమానులు సహకరించాలని కోరారు. ఎవరైనా ఫుల్‌వీల్స్‌తో రోడ్లపై కనిపించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రిజర్వాయర్‌లో శివరామకృష్ణ మృతదేహం లభ్యం

### -దంపతులిద్దరూ బలవన్మరణంతో విషాదం

మిర్యాలగూడ క్రైం,జనవరి 2 (ప్రభాతవార్త)

భార్య ఆత్మహత్యతో మనస్తాపానికి గురై సాగర్ ఎడమకాల్వలో దూకిన గుంటి శివరామకృష్ణ(33) మృతదేహం సోమవారం గరిడేపల్లి మండలం పొనుగోడు రిజర్వాయర్‌లో లభ్యమైంది. వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన గుంటి జానకిరాములు-సరోజనమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కాగా కొన్నేళ్ల క్రితం మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో గుంటి శివరామకృష్ణ-యామిని దంపతులు నివాసం ఉంటున్నారు. శివరామకృష్ణ స్థానిక రాజీవ్‌చౌక్ సమీపంలోని మీసేవా కేంద్రం సెంటర్ అద్దెకు తీసుకొని నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా డిసెంబర్ 30న అనారోగ్య కారణంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు డైరీలో రాసిన యామిని ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అదే రోజు ఇంటి నుండి బయటకు వెళ్లిన శివరామకృష్ణ సైతం సాగర్ ఎడమకాల్వలో దూకి ఆత్మహత్య చేసుకోవడంతో విషాదం నింపింది. చిన్న కొడుకు ఎం చేసుకోడు క్షేమంగా తిరిగొస్తాడన్న ఆశతో గడిచిన మూడు రోజులుగా నిద్రాహారాలు మాని ఎదురుచూసిన ఆ వృద్ధ తల్లిదండ్రులకు తీరని వేదనే మిగిలింది. మూడు రోజులుగా శవం కోసం గాలించగా సోమవారం పొనుగోడు రిజర్వాయర్‌లో లభ్యమైంది. హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబ సభ్యులు అప్పగించగా మిర్యాలగూడలో అంత్యక్రియలు నిర్వహించారు. తల్లిదండ్రుల మృతితో పదేండ్ల వయసున్న వారి ఒక్కగానొక్క కొడుకు యశ్వంత్ ఒంటరి వాడయ్యాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## దళితులకు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని ఆర్డీఓకు వినతి

మిర్యాలగూడ అర్బన్, జనవరి 2 (ప్రభాతవార్త)



మిర్యాలగూడ మండలం కాల్వపల్లిలో సర్వే నెం: 198లో ఉన్న ప్రభుత్వ భూమిని పేద మాదిగలకు పంచాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాల్వపల్లిలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ధనిక రైతులు ఆక్రమించుకోవడమే కాకుండా గ్రామంలోని ఎస్సీలను ప్రభుత్వ భూముల జోలికి రావొద్దని బెదిరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు దళితులకు మూడెకరాల పంచి పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపియూఐ జిల్లా నాయకులు గోపి, కాశీ, బచ్చలకూరి నరేష్, తలకొప్పుల శ్రీను, రాంబాబు, బిక్షం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

### -వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మిర్యాలగూడరూరల్,జనవరి 2 (ప్రభాతవార్త)

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం వైష్ణవి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే ఉత్తరద్వారం గుండా స్వామి వార్లను దర్శించుకున్న భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. గీతామందిర్ దేవాలయంలో ప్రత్యేక అలంకరణల నడుమ శ్రీకృష్ణుడి ఉత్తర ద్వార దర్శనం కల్పించగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అదే విధంగా మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ-వీరవేణి దంపతులు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ శరత్‌బాబు, కుక్కడపు రాంమూర్తి, జయశంకర్, డాక్టర్ ప్రశాంత్, రామకోటేశ్వరావు, ఎంపిటిసి సుజాతసురేష్ సర్పంచ్ బోగబోయిన రాజుయాదవ్, రాంబాబు, మదార్, చిట్టిబాబునాయక్,



వెంకన్న, పద్మయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. త్రిపురారం: వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలకేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వేకువజాముున లేచి తలంటూ స్నానం ఆచరించి పూజలు నిర్వహించారు. వేదపండితులు రాజు ఆశీర్వచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రఘువీర్ జన్మదిన వేడుకలు



మిర్యాలగూడ రూరల్, జనవరి 2 (ప్రభాతవార్త)

సీనియర్ కాంగ్రెస్ నాయకులు జానారెడ్డి తనయుడు టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం ఆధ్వర్యంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌లు కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, మెరుగు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, తలకొప్పుల సైదులుమాదిగ, పొదిల వెంకన్నయాదవ్, వెంకటేశ్వర్లు, పగిడి రామలింగయ్యయాదవ్, కంచగంట్ల లింగయ్యయాదవ్, కోట శ్రీనివాస్‌రావు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పై చర్యలు తీసుకోవాలి

త్రిపురారం,జనవరి 2 (ప్రభాతవార్త)



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై ట్విట్టర్ వేదికగా జర్నలిస్టు శంకర్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా అతనిపై చర్యలు తీసుకోవాలంటూ పార్టీ జిల్లా సోషల్‌మీడియా కన్వీనర్ కటికం మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయన వెంట బిజెవైఎం మండల అధ్యక్షులు పొనుగోటి హరీష్, నాయకులు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రమేష్, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిఅరెస్ట్ పట్ల .. కాంగ్రెస్ అధ్వర్యంలో నిరసన

మిర్యాలగూడ క్రైం , జనవరి 2 (ప్రభాతవార్త)



ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అరెస్ట్ నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, ప్రజాస్వామ్యహితంగా నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, సురేందర్‌రెడ్డి , రామకృష్ణ, తలకొప్పుల సైదులుమాదిగ, కోట శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



త్రిపురారం: జనవరి 2 (ప్రభాతవార్త)

టిపిసిసి ప్రధానకార్యదర్శి కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాల బుచ్చిరెడ్డి అధ్వర్యంలో కేక్‌కట్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కె హుస్సేన్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పద్మ, సైదులుగౌడ్, మారయ్య, సంతోష్‌రెడ్డి, రాజారాంసింగ్, కిషన్, కృష్ణ, వెంకట్రామనాయక్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెద్దదేవులపల్లి గ్రామంలో సర్పంచ్ ఠాకూర్ రాణిబాయి అధ్వర్యంలో రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్‌కట్ ఘనంగా నిర్వహించారు.

## బుద్ధవనం సందర్శించిన మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నాగార్జునసాగర్, జనవరి 2 (ప్రభాతవార్త):



నాగార్జునసాగర్ బుద్ధవనంను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు మిత్రులతో కలిసి సందర్శించారు. బుద్ధవనంలోని బౌద్ధశిల్ప సంపదను తిలకించారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం విజయపురిసౌత్ లోని ఏపిఆర్జేసీ కళాశాలను సందర్శించారు. ఎమ్మెల్యే స్నేహితుడు ఏపీఆర్జేసీ పూర్వ విద్యార్థి కావడంతో కళాశాలను సందర్శించారు.

## నేడు సాగర్‌లో విద్యుత్ అంతరాయం

నాగార్జునసాగర్, జనవరి 2 (ప్రభాతవార్త):

విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం సాగర్ కాలనీలలో విద్యుత్ అంతరాయం కలగనున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. హిల్‌కాలనీ, పైలాన్‌కాలనీ, విద్యుత్ వినియోగదారులకు ఈనెల 3వ తేదీ ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఫీడర్ మరమ్మతుల కారణంగా విద్యుత్ అంతరాయం కలుగుతుందని

## స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం




తుర్కపల్లి, (ప్రభాతవార్త :

స్థానిక సంస్థలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించి సర్పంచ్‌లను అవమాన పరుస్తుందని అన్నారు. దీంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో సోమవారం టీపీసీసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మహాధర్నా కార్యక్రమం ఉన్న నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇందిరాపార్క్ ధర్నాకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్న కేసీఆర్‌కు రాబోయే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తుర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు సోమల్ల వెంకటేష్, వార్డు సభ్యుడు ఆకుల సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సురేష్, బండారు శ్రీను, భూక్యా రమేష్‌నాయక్, బండారి యాదగిరి, తదితర కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

అనంతగిరి, జనవరి 02 (ప్రభాతవార్త

మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు వేకువజామునే తలంటుస్నానాలను ఆచరించి ఆలయానికి చేరుకుని ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## అన్నివర్గాలవారికి స్థానం కల్పించాలి

కొండమల్లేపల్లి,2జనవరి, (ప్రభాతవార్త:

నియోజకవర్గ స్థాయి మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కమిటీలలో అన్ని వర్గాలవారికి స్థానం కల్పించాలని ఆ పార్టీ నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు. గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసి అన్ని వర్గాల ప్రజలకోసం సేవ చేసి వారి మన్ననలను పొందిందని , అదేవిధంగా నూతనంగా ఏర్పాటు కానున్న కాంగ్రెస్ పార్టీ కమిటీల ఎన్నికలలో కూడా అన్ని వర్గాలవారికి నియోజకవర్గ, మండలస్థాయిలలో స్థానం కల్పించాలని పార్టీపై అన్ని వర్గాలప్రజల విశ్వాసాన్ని బలపరిచేవిధంగా కమిటీ ఎన్నికలు జరగాలని అన్నారు.

## కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దవూర, జనవరి 2 (ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర యువనాయకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుందురూ రఘువీర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో చలకుర్తి ఎక్స్‌రోడ్డు నందు నిర్వహించిన కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాలియా టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కోట నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, నియోజకవర్గ యువనాయకులు సల్ల హనుమంత్, యువనాయకులు మేకల శ్రీకాంత్‌రెడ్డి, పెద్దవూర పిఎసిఎస్ డైరెక్టర్ చిన్నానాయక్, పెద్దవూర ఎన్ఎస్ సెల్ అధ్యక్షులు రమావత్ నారాయణనాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ పెద్దవూర అధ్యక్షులు నాగేశ్వర్‌రావునాయక్, మాజీ సర్పంచ్ సీతారాంనాయక్, లాలునాయక్, బాబునాయక్, పోతురాజు రవికుమార్, రమేష్‌నాయక్, ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే పోదెం వీరయ్య

వెంకటాపురం(నూగూరు),జనవరి02,(ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్థానిక కాఫేడ్ మైదానంలో ఎమ్మెల్యే పోదెం వీరయ్య జన్మదినం పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ముందుగా మండలకేంద్రానికి ఎమ్మెల్యే చెరుకోగానే శివాలయం వద్ద నుండి అభిమానులు ఆయనకు ఘనస్వాగతం పలికారు అనంతరం అక్కడి నుండి ర్యాలీగా వస్తు స్థానిక అంబేద్కర్ సెంటర్లో గజమాలతో సత్కరించారు అక్కడినుండి ఆయన నేరుగా సభప్రాంగణానికి చేరుకున్నారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సామాన్యులకు చేసింది ఏమి లేదని ధరల భారం ప్రజలపై మోపుతున్నారు అని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం అయ్యాయి అని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి జరిగింది అని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పోదెం వీరయ్య మాట్లాడుతూ నాజన్మదినం పురస్కరించుకొని ఇంతగా భారీ ఏర్పాట్లు చేయడంతోపాటు ఇంత మంది కార్యకర్తలు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండడంతోపాటు అందుబాటులో ఉంటాను అన్నారు పార్టీమారుతున్నట్లు వచ్చిన ఆరోపణలు ఆయన కొట్టిపారేశారు కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు ఈకార్యక్రమానికి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు, మలుగు మండలాల నుంచి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**అలరించిన ర్యాలీ కార్యక్రమం:**

ఎమ్మెల్యేకి స్వాగతం పలికేందుకు చేసిన ఏర్పాట్లు అలరించాయి ముందుగా పెద్దఎత్తున బాణసంచా కాల్చగా బంతిపూల వర్షంతోపాటు బ్లోయర్‌తో రంగుకాగితాల వర్షంలా కురిపించడం చూపురలను ఆకట్టుకుంది గజమాల వేయడానికి క్రేన్‌లసాయంతో చేసిన ఏర్పాట్లు రోడ్‌షోలో కొత్తదనం కనిపించేలా చేసింది ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిడెం మోహన్ రావు, సయ్యద్ హుస్సేన్, చిడెం శివ, మన్యం సునీల్, సితాదేవి, గార్లపాటి రవి, నల్లాపు దుర్గాప్రసాద్, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఎస్టీయు

**ఏటూరునాగారం, జనవరి 2, (ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని సిఐ మండల రాజు అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎస్టీయు క్యాలెండర్, డైరీని మండల అధ్యక్షులు మంచర్ల టవి వీరభద్రం ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎస్టీయు సంఘం ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకొని 76వ వసంతంలోకి ప్రవేశించిందని అన్నారు. విద్యాభివృద్ధికి పాటుపడుతూనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించే సంఘం అవసరమని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తనవంతు సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ, అటవీ ప్రాంతంలో ఉన్న ఉపాధ్యాయులు వారి సేవలను విద్యార్థులకు అందించి వారిని ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కష్టపడాలని కోరారు. కాగా ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించి ఉపాధ్యాయులకు సిఐ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సంఘం ప్రధానకార్యదర్శి వాంకుడోతు రాంబాబు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బానోత్ విజయ్, జిల్లా నాయకులు ఎస్.బి నాయుడు, మంద రవీందర్, బి. సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

నకిరేకల్,2డిసెంబర్ (ప్రభాతవార్త:



నకిరేకల్ పట్టణంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాలధారణ స్వాములకు బోనగిరి కిరణ్‌కుమార్ గురుస్వామి ధర్మపత్ని కళ్యాణ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, అన్నదాన కమిటీ సంజీవరెడ్డి, రావిరాల దయాకర్ , కృష్ణారెడ్డి ,గురుస్వాములు శేషరాజుపల్లి వీరస్వామి, తిరుమల స్వామి, మల్లయ్య స్వామి, పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, పలు సంఘాల నాయకులు

నల్లగొండ కలెక్టరేట్,2డిసెంబర్ (ప్రభాతవార్త:



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డిని స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్(రెవెన్యూ) బాస్కర్‌రావులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పలువురు జిల్లా అధికారులు, పలు ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకెలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపిన బిజేపీ నాయకులు

తుర్కపల్లి, (ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో వేముల సత్యనారాయణగౌడ్ కుమారుడు వేముల మధు (19) అకాల మరణం చెందడంతో ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతిపట్ల కుటుంబసభ్యులకు బిజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ సోమవారం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండలం బిజేపీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, బిజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, కట్కూరి రాజుగౌడ్, బీనారం కనకయ్య బీనారం నర్సింహ్మా, మాడిశెట్టి శ్రీనివాస్, కొత్తపల్లి బాలనర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

*చిట్యాల రూరల్, జనవరి 02 (ప్రభాతవార్త)*



చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని శ్రీఆండాలు శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం వైభవంగా జరుపుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీరంగం పాండురంగాచార్యులు దేవాలయంలోని ఉత్సవి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. ఉదయం ను ండే భక్తులు, మహిళలు మంగళహారతులతో ఆలయంలో ఉత్తర ముఖద్వారం నుండి హరేరామ నామస్మరణతో శ్రీ వైష్ణవ భాగవతోత్తములు ద్రావిడ దివ్య ప్రబంధ పారాయణం గావించుచుండగా పెరుమాళ్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్ధన్ వైకుంఠ ఏకాదశి ప్రాముఖ్యతను భక్తులకు తెలిపారు. ఆలయ పరిసరాలు భగవన్నామస్మరణ సంకీర్తనలతో మారుమోగడంతో పాటు సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తబృందం అధ్యక్షులు ముశం రామస్వామి, ప్రధాన కార్యదర్శి గుర్రం భిక్షం, సంయుక్త కార్యదర్శి గుర్రం భిక్షం, సంయుక్త కార్యదర్శి పిల్లలమర్రి చెన్నయ్య, శ్రీనివాస్, ఆనందం కృష్ణయ్య, చెరుపల్లి గోవర్ధన్, మిరియాల వేణు, వెంకన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికప్తై లైంగిక దాడి

*తుంగతుర్తి, జనవరి 02, ప్రభాతవార్త:*

మైనర్ బాలికపై దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి. డానియల్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోనఇ తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై లైంగిక దాడి జరిగిందని తెలిపారు. ఆ బాలిక స్వగ్రామమైన సూర్యాపేటలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన యువకుడు బాలిక ఇంటి పక్కన ఒంటెద్దు నాగేందర్ అనే ఆటో డ్రైవర్ ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. ఈ క్రమంలో అతను ఆదివారం రాత్రి కళాశాల పరిసరాల వద్దకు వచ్చి ఆమెను బయటకు రావడానికి నిరాకరించడంతో ఆమెను బ్లాక్ మెయిల్ చేసే ఉద్దేశంతో నీవు రాకుంటే నేను చనిపోతానని చెప్పడంతో ఆమె బయటకు వచ్చింది. దీంతో ఆమెపై అతడు లైంగిక దాడి పాల్పడినట్లు తెలిపారు. అనంతరం అక్కడ కొట్టి అతను అక్కడ నుండి జారుకున్నాడు. ఈ క్రమంలో ఆమె కళాశాలకు వెళ్లి తనకు జరిగిన దాడి గురించి ప్రిన్సిపల్‌తో చెప్పడంతో తల్లిదండ్రులను పిలిపించారు. ఈ మేరకు బాలిక తల్లిదండ్రుల పిర్యాదు మేరకు యువకుడు పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సర్వేల్‌లో ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, జనవరి 2 (ప్రభాతవార్త)*



సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను ఇండ్లు లేని వారికి అందించాలని, సర్వే నెం. 607,616,619,620,621,622లను సర్వే చేసి అందులో ఉన్న పోరంబోకు, గ్రామ కంట భూములను వెలికి తీయాలని ఆ గ్రామ ఉప సర్పంచు బాలగోని బక్కులు, మాజీ సర్పంచు ఈసం సోమేశ్వర్, బిఎస్‌పి నియోజవకర్గ కోశాధికారి కత్తుల పరమేష్, సిలువేరు భిక్షపతి, కత్తుల చంద్రశేఖర్, కట్టెల రామస్వామి, కట్టెల యాదయ్యలు తహశీల్దార్‌ను సోమవారం కలిసి విన్నవించారు.

## శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

*రాజాపేట, జనవరి 02, ప్రభాతవార్త:*



రాజపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారా దర్శన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు. వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ మంత్రోచ్చారణలు నిర్వహించగా సుమారు మూడు గంటల పాటు విశేష కార్యక్రమాలు జరిగాయి. 6:30ని.లకు ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి శ్రీ స్వామివారి దర్శనాన్ని దంపతులు గ్రామస్తులు చేసుకున్నారు. మంగళహారతులతో శ్రీ స్వామివారి నామస్మరణ చేస్తూ దర్శనం జరుపుకున్నారు. అనంతరం అర్చక స్వాములు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ముక్కోటి ఏకాదశి పండుగ విశేషాన్ని భక్తులకు తెలియజేశారు. మహిళలు మంగళహారతులతో పూజలు చేసి దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు పచ్చని తోరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రాంతమంతా శ్రీ స్వామివారి నామస్మరణతో మార్మోగింది.

## కాంగ్రెస్ నాయకులు అరెస్ట్

*ఆలేరుటౌన్, జనవరి 02, ప్రభాతవార్త:*



సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా సోమవారం కాంగ్రెస్ నాయకులను స్థానిక బస్టాండ్ ఆవరణంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ చేసిన వారిలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, మహిళా జిల్లా అధ్యక్షురాల నీలం పద్మ, 1వ వార్డు కౌన్సిలర్ చింతల పాణి సునీత శ్రీనివాస్ రెడ్డి తదితులు ఉన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

*అడవిదేవులపల్లి,జనవరి,ప్రభాతవార్త:*



మండల పరిధథిలోని మొల్కచెర్ల గ్రామ పంచాయితీ పరిధిలో స్తానిక ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వెంకట్రామ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఉన్నత లక్ష్యాల సాధనలో, సామర్థ్యాల అభివృద్ధిలో పోటీ పడి సాధించాలన్నారు. విద్యార్థులు తమ తరగతిలో ఉన్న సామర్థాలను సాధిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉత్తములుగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణతో విద్య నభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రలేఖనం, క్విజ్ తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు.అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపి ,రమాదేవి, విజయలక్ష్మి, ప్రదీప్, కృష్ణయ్య, వీరేవష్, రాణి, సునీత, ఏసు , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల ముందస్తు అరెస్టు

*కొండమల్లేపల్లి,2జనవరి, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రామ పంచాయితీలకు నిధులు రాక సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని సోమవారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టే ధర్నాకు వెళ్లకుండా కొండమల్లేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఎంపిటిసిలను ముందస్తుగా స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో సర్పంచులు గడ్డం శ్రీరాములు,ఇస్లావత్ రాకేష్ నాయక్, రమావత్ రవి నాయక్, పంది శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఘనంగా హౌజ్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ 24వ వార్శికోత్సవం

*చండూరు/గట్టుపల్,2జనవరి, ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండల కేంద్రంలోని హౌజ్ ఆఫ్ ప్రేయర్ చిర్చ 24వ వార్శికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పాస్టర్ బి. శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ మానవ రూపంలో ఈ లోకానికి వచ్చిన క్రీస్తు ప్రేమ,కరుణ,దయ గుణాలతో జీవించాలని ప్రజలకు సందేవం ఇచ్చారని అన్నారు. జీసస్ ప్రేరణతో అనేక మంది మిషనరీస్ ద్వారా పేద ప్రజలకు విద్య, వైద్య సేవలందిస్తున్నారన్నారు. క్రిస్తు మార్గాన్ని అనుసరిస్తూ ఈ ప్రాంతంలో పాస్టర్ శి సేవలందిస్తుండటం గొప్ప విషయం అన్నారు.భారత దేశం లౌకిక దేశమని అన్ని మతాలు, వార్గల ప్రజలందరికి జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ చర్చి వార్శికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్లు సర్పంచ్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవ సోదరులు ప్రత్యేక గీతాలాపన చేశారు.నల్లగొండ చర్చి పాస్టర్ వ్యాఖ్య సందేశం ఇఆచ్చారు . స్థానిక పాస్టర్ శివ దంపతులు పల్లె రవికుమార్‌తోపాటు గ్రామ సర్పంచ్ ఈడ రోజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైద్రాబాద్, సత్తెన పల్లి పాస్టర్ సత్యం, ఐజాక్, మదుసూదన్‌రావు, దేవదాసు, పుల్‌సింగ్, ఎలీషా, లక్ష్మణ్, సూర్యాపేట, సింగారం , శివన్నగూడెం పాస్టర్లు రమేష్; విజయప్రసాద్, సుదాకర్, వివిద ప్రాంతాలనుండి వచ్చిన క్రీస్తు సేవకులు, క్రైస్తవులు , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు త్వరలో పరిష్కరిస్తాం

**...... కస్తూరి ఫౌండేషన్**

*చండూరు,2జనవరి, ప్రభాతవార్త:*



విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కస్తూరి ఫౌండేషన్ ద్వారా త్వరలో పరిష్కరిస్తామని ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులపై ఉపాధ్యాయులను, విద్యాకమిటి చైర్మన్ ద్వారా ఆయన తెలుసుకున్నారు. సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా శ్రీచరణ్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ దోటి వెంకన్న, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, మహేష్; పిన్నింటి నరేందర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, జహంగీర్ , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తుకు వెంటనే పరిష్కరించిన కలెక్టర్

### వికలాంగుడికి ట్రై సైకిల్ అందజేసిన కలెక్టర్

*సూర్యాపేట, జనవరి 02, (ప్రభాతవార్త):*



ప్రజావాణి కార్యక్రమంలో వికలాంగుడు అందజేసిన దరఖాస్తుకు వెంటనే ట్రై సైకిల్స్ అందజేసిన జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పక పాల్గొనాలని అధికారులందరూ సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని లేనివో అట్టి వారిపై చర్యలు తీసుకో బడతాయని కలెక్టర్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ధరఖాస్తులను సంబంధిత ఖాశలు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ యస్.మోహన్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి రీట్రీట్ సెంటర్‌ను ప్రారంభించనున్న రాష్ట్రపతి

*బీబీనగర్, జనవరి 02 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహాదేశ్‌పురం గ్రామంలో నిర్మించిన బ్రహ్మకుమారి రీట్రీట్ సెంటర్‌ను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మంగళ వారం రాజస్తాన్ మౌంటాబ్ నుండి వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నట్లు బ్రహ్మ కుమారి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## ఈనెల 7లోగా అన్ని పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారి

*భువనగిరి టౌన్, జనవరి 02 ప్రభాతవార్త :*



మనఊరు మనబడి కార్యక్రమంలో ఎంపిక చేసిన 34 మోడల్ స్కూల్స్ లలో ఈ నెల 7వ తేదీలోగా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మండలానికి రెండు చొప్పున ఎంపిక చేసిన 34 మోడల్ స్కూల్స్‌లలో పనులను సమీక్షించారు. కొత్త ఫర్నీచర్, గ్రీన్ బోర్డులు, నేమ్‌బోర్డులు, రిపేర్లు పూర్తి చేసుకుని అందమైన పెయింటింగ్ పనులతో ఈ నెల 7లోగా ప్రారంభానికి సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మనఊరు మనబడి కార్యక్రమంలో ఎంపిక చేసిన పాఠశాలల్లో కూడా డైనింగ్ హాల్స్, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వచ్చే ఫిబ్రవరి 15లోగా పూర్తి చేసుకోవాలని, పనులను వేగంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శంకరయ్య, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ లక్ష్మణ్, డిఈ, ఏఈలు పాల్గొన్నారు.

## యాదాద్రిలో అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

### ఉత్తర ద్వారంలో భక్తులకు స్వామివారి దివ్యదర్శనం

*యాదగిరిగుట్ట, జనవరి 02, (ప్రభాతవార్త):*





యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి క్షేత్రంలో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత వైభవంగా సాంప్రదాయ బద్ధంగా జరిగాయి. ఉత్తర ద్వారం గుండా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 6:38 గంటలకు ఉత్తర ద్వారం భక్తుల వద్దకు వేంచేయగా శ్రీ స్వామి వారు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పులకించి తరించిపోయి జై నరసింహా నామస్మరణతో పూజించారు. ఈ వేడుకలను పాంచరాత్ర ఆగమన రీత్యా ప్రధానార్చకులు నల్లన్ థీగల్ లక్ష్మీ నరసింహా చార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు వేద పండితులు అత్యంత వైభంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, వినయ్‌బాస్కర్, రామకృష్ణరావు, ప్రభుత్వ ప్లానింగ్ కమిటీ సభ్యులు నర్సింగరావు, ప్రభుత్వ సలహాదారు బూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంద్రరావు, బూపాలపల్లి ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఐఏఎస్ అధికారి కృష్ణ బాస్కర్, రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య, ఎమ్మెల్సీ భాను ప్రకాష్, వైటీడీఏ, వైస్ చైర్మన్ కిషన్‌రావు, ఆర్డీఓ బూపాల్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నరసింహామూర్తి, ఇవో గీత ఉపకార్య నిర్వాహణాధికారి సహాయ కార్యనిర్వాణా అధికారులు పర్యవేక్షకులు ఉద్యోగ సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఆలయాన్ని పూలమాలలతో విద్యుత్తు దీపాలతో పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు.

## పురాతన విగ్రహం లభ్యం

**- స్థానికుల పూజలు**

**- స్థలం కబ్జా చేసేందుకు యత్నం అని కళాశాల ప్రిన్సిపాల్ ఆరోపణ**

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 2:*





హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణి రాజారమేష్ సోమవారం కంపచెట్లు శుభ్రం చేస్తుండగా పురాతన విగ్రహం కనిపించింది. దీంతో వెంటనే స్థానిక పూజారులు మురళీరమణాచార్యులు, వెంకటాచార్యులు, స్థానికులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు వెళ్లి అవిగహాన్ని పరిశీలించి నీళ్లతో శుభ్రం చేయగా అది గంగానాగస్వరూప ఆకారంలో ఉండడంతో సదరు పూజారులు అర్కాలజీ వారికి వాట్సప్ ద్వారా పంపి గంగమ్మతల్లి విగ్రహంగా నిర్ధారించారు. దీంతో స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, జిల్లా మున్సిపాల్ కౌన్సిలర్ల చైర్మన్ వర్రవెంకటరెడ్డిగంగాభవాని, స్థానిక నాయకులు జవ్వాజి వెంకటేశ్వర్లు, అల్లి పెద్దిరాజు, చింతల వెంకటేశ్వర్లుమాధవి, బూడిద గోవింద్, బాలరాజు, చెరుపల్లి ముత్యాలు, సురభి రాంబాబు, సైదాచారి తదితరులు సందర్శించి పూజలు నిర్వహించారు.

**స్థల ఆక్రమణకే విగ్రహ సృష్టిః**

ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని ఆక్రమించేందుకు కొంత మంది కావాలని విగ్రహాన్ని సృష్టించారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ ఆరోపించారు. అనుమతి లేకుండా కళాశాల అవరణలో శుభ్రం పేరుతో ఇలా వ్యవహరించడం సరికాదని ప్రిన్సిపాల్ అధ్యాపకులు చెప్పినా లెక్కచేయకుండా గుడికట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కళాశాలకు 9 ఎకరాల భూమి ఉన్నదని పడమర వైపు సాగర్ ఎడమ కాల్వ కట్ట ఉత్తరం అహల్య వాగు హద్దులుగా ఉన్నాయన్నారు. దీనిపై స్థానిక ఎస్.ఐ, తహసీల్దార్, మున్సిపాలిటీ కమీషనర్‌లకు ఫిర్యాదు చేశామని ఇక్కడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, కస్తూర్బా పాఠశాల, హాస్టల్స్ లలో విద్యార్థులకు అంతరాయం కలిగి విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందని, కళాశాల ప్రశాంత వాతావరణం కూడా దెబ్బతింటుందన్నారు. కళాశాల అవరణలో గుడికట్టే ప్రయత్నాన్ని వెంటనే నిలిపివేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకలు

*నల్లగొండ కల్చరల్,2డిసెంబర్ ప్రభాతవార్త:*



నల్లగొండ పట్టణంలోని వివిధ దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి పర్వదినవేడుకలుచ్చీసోమవారం వైభవంగా నిర్వహించారు. రామగిరిలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో తెల్లవారు జామునుండే భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి దంపతులు విచ్చేప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చకిలం వేణుగోపాల్‌రావు, యాట జయప్రద, మిర్యాల స్వామి, శ్రీను, కక్కిరేణి లక్ష్మినారాయణ, కవితా దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా పానగల్లు శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొడదల యాదగిరి, ధర్మకర్తలు నారాయాదయ్య, కొడదల అరుణ, కుంచం రాములు, యాదయ్య, శ్రీమన్నారాయణ, వేముల కృష్ణయ్య, గమ్ముల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండేభక్తులు ఆలయానికి పోటెత్తారు.ప్రత్యేక పూజలు అనంతరం ఉత్తర ద్వారంలో దైవ దర్శనం కల్పించారు.పూజా కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ అనూష, ఆలయ చైర్మన్ మొరిశెట్టి నాగేశ్వర్‌రావు మమత, పున్నపురాజు యాదగిరి, అచ్చిరాజు,హిమా నాయక్, రాజమ్మ, మాధవి, విశాలాక్షి, వసంత, దాదామోదర్‌రెడ్డి, సుజాత, కిరణ్, రవీందర్‌రెడ్డి,మమత, శ్రీనివాస్‌రెడ్డి, దీపజ్యోతి, వేణు, అరుందతి, తదితరులు పాల్గొన్నారు.

